నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం
28 సెప్టెంబరు
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# గుంటూరును క్లీన్ సిటీగా మారుస్తాం

- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర హామీ
- లోతట్టు ప్రాంత ప్రజలు ఇబ్బంది పడకుండా పరిష్కరిస్తాం
- కార్పొరేషన్ రెవెన్యూ అధికారులు తీరుపై ఆగ్రహం
- చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశం





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** భారీ వర్షాల వలన లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని , అలాగే గుంటూరు ను క్లీన్ సిటీ గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నగరపాలక సంస్థ పరిధిలోని చుట్టగుంట, ఏ.టి.అగ్రహారం , కేవిపి కాలనీ లోని జోసఫ్ నగర్ , లక్ష్మీ నగర్ తదితర ప్రాంతాల్లో డ్రైన్ల వ్యవస్థ తీరు తెన్నులను పరిశీలించేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు గళ్ళ మాధవి, నగరపాలక సంస్థ అధికారులతో కలసి పర్యటించారు. చుట్టుగుంట రైతు బజార్ సమీపంలోని సజావుగా సాగని డ్రెయిన్లను పరిశీలించి స్థానికుల సమస్యలను సహాయ మంత్రి పెమ్మసాని అడిగి తెలుసుకున్నారు. సైడ్ కాలువలు విస్తరించని కారణంగా మురుగు పొంగి రోడ్లమీదకు చేరుతుందని ఏటి అగ్రహారం స్థానికులు సహాయ మంత్రికి తెలిపారు. అలాగే జోసఫ్ నగర్ లో సైడ్ కాలువల సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై సంబంధిత అధికారులను వివరణ కోరగా ప్రస్తుతం ఉన్న 24 అడుగుల రోడ్డును మాస్టర్ ప్లాన్ లో ఉన్న విధంగా 60 అడుగుల రోడ్డుగా పెంచే అవకాశం ఉందని తెలిపారు. అయితే కౌన్సిల్ నుంచి ఆమోదం పొందాల్సి ఉంటుందని కార్పొరేషన్ అధికారులు సహాయ మంత్రికి వివరించారు. అలాగే చంద్రభానుడి గుంట చెరువు ఇటీవల పొంగి నీటి మునిగిన ప్రాంతాలను ఆయన పరిశీలించారు. భారీ వర్షం కురిసిన ప్రతిసారీ సమీపంలోని నాలుగు కాలనీలు ముంపునకు గురవుతున్నాయని స్థానికులు తెలియజేయగా, సమస్యకు పరిష్కారం దిశగా సి ఎస్ ఆర్ ఫండ్ లేదా అమృత్ పథకం కింద ఆ ప్రాజెక్టును చేర్చి త్వరగా ప్రక్రియను ప్రారంభించాలని అధికారులకు డా. పెమ్మసాని చంద్ర శేఖర్ ఆదేశించారు. స్థానిక జోసఫ్ నగర్, లక్ష్మీ నగర్, నల్లపాడు రోడ్డు వద్ద జరిగిన పరిశీలనలో భాగంగా కార్పొరేషన్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల సామర్థ్యాన్ని బట్టి పది రోజులు మొదలు మూడు , నాలుగు వారాల్లో చెప్పిన పనులు పూర్తి చేయాలని సహాయ మంత్రి స్పష్టం చేశారు. పనిచేయని ఉద్యోగులు, సిబ్బందిపై డిసిప్లినరీ యాక్షన్ కింద చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పర్యటనలో ఆదేశించిన ప్రకారం పనులు చేయని వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. మునిసిపల్ , రెవెన్యూ అధికారులు ఒక టైం బాండ్ పెట్టుకొని అందుకు తగ్గట్టుగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నగరంలోని లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రాథమిక స్థాయిలో నిలిచిన నీటిని బయటకు పంపేందుకు జియంసి ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దాతల సహకారంతో నగరంలో త్వరలో సమగ్ర అభివృద్ధి పనులు చేపడతామన్నారు. వర్షం నీరు , మురుగు పారుదల లేకుండా నగరంలో పలు ప్రాంతాలలోని డ్రైన్లపై వున్న ఆక్రమణలను తొలగించాల్సి వుందన్నారు. ఆక్రమణలలో కొందరు పేద వారు ఉన్నారని , డ్రైన్లపై వున్న పేద వారిని గుర్తించి వారికి సమస్య పట్ల అవగాహన కల్పించి అర్హులైన వారికి నష్ట పరిహారం ప్రత్యామ్నాయం చూపి ఆక్రమణలు తొలగిస్తామన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో ఇప్పటికే శాసన సభ్యురాలు అన్ని వార్డులలో పర్యటిస్తూ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారాల కోసం యాక్షన్ ప్లాన్ ను సిద్దం చేస్తున్నారన్నారు. పారిశుధ్య పనుల్లో మోడల్ డివిజన్ గా తీర్చిదిద్దుతున్నారని, త్వరలోనే మిగిలిన డివిజన్లలో ఇదే తరహా పనులు చేపట్టాలన్నారు. శంకర్ విలాస్ సెంటర్ లో ఆర్ ఓ బి నిర్మాణానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ హామీ ఇచ్చారని , ఇది గత 30 సంవత్సరాల నుండి గుంటూరు ప్రజల తీరని కల అని, ఇందుకు ఏమి చేయాలి అనే విషయమై డిపిఆర్ లు తయారు చేసి అందుకు అవసరమైన వివరాలు అందించడం జరిగిందన్నారు. అనుమతులు వచ్చిన వెంటనే పనులు మొదలు పెట్టడం జరుగుతుందని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు గళ్ళ మాధవి మాట్లాడుతూ జోసఫ్ నగర్ చంద్రభానుడిగుంట చెరువు ఎప్పుడు ఎండని చెరువని , ఇటీవల కురిసిన వర్షాలకు చెరువు పొంగి సుమారు 600 ఇళ్ళలో నీరు చేరి తీవ్ర ఇబ్బందులు తలెత్తాయన్నారు. త్వరలో చెరువుకు కట్ట ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్దం చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే నగరంలో వున్న అన్ని చెరువులు అన్యాక్రాంతం అవకుండా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నా మన్నారు. గుంటూరు నగర సమస్యల పరిష్కారానికి కేంద్ర సహాయ మంత్రి సంపూర్ణ మద్దతు ఇస్తూ ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. అలాగే పారిశుధ్య పనులను ఇప్పటికే ఒక డివిజన్‌ను మోడల్ గా చేపట్టమని, త్వరలో అన్ని డివిజన్లలో అమలు చేస్తామని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని గ్రీన్ నియోజక వర్గంగా, రాబోయే రోజుల్లో క్లీన్ గుంటూరుగా మార్చే బాధ్యత చేపట్టడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో జియంసి అదనపు కమిషనర్ రాజ్యాలక్ష్మీ , డిప్యూటీ కమిషనర్లు శ్రీనివాస్, వెంకట కృష్ణ, ఎస్.ఈ శ్యామ్ సుందర్ , టౌన్ ప్లానర్ రాంబాబు, టీపీఎస్ లక్ష్మణస్వామి, గుంటూరు పశ్చిమ మండల తహసిల్దార్ వెంకటేశ్వర్లు, క్రిస్టియన్ మైనారిటీ సెల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యానీ తదితరులు పాల్గొన్నారు.



## మతంకంటే మానవత్వమే గొప్పది

- విశ్వ మానవతావాది జాషువా
- నేడు గుర్రం జాషువా 129 వ జయంతి

**సత్తెనపల్లిరూరల్, మేజర్ న్యూస్:** మనుషుల్లో పెరుగుతున్న అమానవీయ మౌఢ్యాలను ఖండిస్తూ- మనుజులార మాది ఘనమైన మతమని / ఒకడు తరిమి తరిమి/ ఉగ్గడించు పెక్కు మతములిట్లు/ పేచీలు సాగింప మార్గమేది ..అని మహాకవి జాషువా అన్ని మతాల వారిని ఆనాడే ప్రశ్నించాడు. మతం కంటే మానవత్వమే గొప్పదని, మానవత్వానికి మకుట ధారణచేయమన్నాడు. బ్రహ్మ నుండి పుట్టినవి నాలుగే జాతులన్నారే, మరి నేను పంచముడిని ఎలా అవుతానని ప్రశ్నిస్తాడు?”. ‘వడగాల్పు నా జీవితమైతే వెన్నెల నా కవిత్వం’ అంటాడు. చీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందాడు, అంటరాని తల్లి కన్న ఆ ఆణిముత్యం ఎదుర్కొన్న అవమానాలను కవిత్వమనే ఖడ్గంతో చీల్చిచండాడు. సంఘ సంస్కరణలతో, మూఢా చారాలపై తిరగబడ్డాడు. ఇది టూకీగా చెప్పాలంటే గుర్రం జాషువా ఆలోచనల అంతఃరంగం, భావావేశ తరంగం. నేడు జాషువా 129వ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక కథనం.

**పేదరికం-కులతాలు ఆయన గురువులు**

వినుకొండలో 1895 సెప్టెంబరు 28న వీరయ్య, లింగమ్మ దంపతులకు జాషువా జన్మించారు. జాషువా తండ్రి ఒక యాదవ కులానికి చెందినవాడు. తల్లి అప్పటికే పేదరికం-కులమాతాలు ఆయన గురువులు ఎంతో నిరాదరణకు గురవుతున్న సమాజంలో అట్టడుగు వర్గంలో జీవిస్తున్న మాదిగ కుటుంబానికి చెందినామె. ఆమెను ప్రేమిం చాడు. 1895కి ముందే జాషువా తండ్రి వీరయ్య, ఒక మాదిగ మ్మాయిని పెళ్ళి చేసుకోవడమంటే ఎంత సంఘర్షణో ఆలోచించండి. అదే సంఘర్షణ, అలాంటి సంఘర్షణనే జాషువా కూడా అనుభవిం చాడు. మూఢాచారాలతో నిండిన ఆనాటి సమాజంలో చిన్ననాటి నుంచే ఛీత్కారాలు ఎదుర్కొన్నారు జాషువా. చదువుకోవడానికి బడిలో చేరిన తర్వాత జాషువాకు కష్టాలు మొదలయ్యాయి. ఉపాధ్యాయులు, తోటి పిల్లల నుంచి ఎన్నో అవమానాలకు గురయ్యారు. అయితే అగ్ర వర్ణాల

మిగతా 3లో..

## పరిసరాల పరిశుభ్రతే ప్రధమ లక్ష్యం



**మంగళగిరి మేజర్ న్యూస్:** మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ ఆద్వర్యం లో స్వచ్చతా హి సేవా కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం జరుగుతున్నాయి. శుక్రవారం యర్రబాలెం లో స్వీపింగ్ మెషిన్ తో రోడ్లను శుభ్ర పరిచారు. డ్రైనేజీ కాలువలు పూడిక తొలగించారు. డంపింగ్ యార్డు చెత్తను ఎత్తి వేసి బ్లీచింగ్ చల్లించారు. కాలువలు, డివైడర్ లా వెంబడి కలుపు మొక్కలు తొలగించారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ కమీషనర్ అలీం భాషా మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కోసం స్వచ్చత హి సేవ లో భాగంగా గత పది రోజులుగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో ఇల్లు, పరిసరాల పరిశుభ్రత అంతే ముఖ్యమని తెలిపారు. మంగళగిరి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని కమిషనర్ అన్నారు.

## వివిఐటిలో 'ఐక్యా 2కే24 "



**పెదకాకాని మేజర్ న్యూస్ :** వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాలలోని ఐఈటీఈ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఐక్యా 2కే24 సాంకేతిక సదస్సును ఐఈటీఈ విద్యార్థి విభాగం చైర్మన్ డా? బి. సూర్యప్రసాద్ ప్రారంభించారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ వేడుకలో 30కళాశాలకు చెందిన 1400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వేడుకలలో డైవ్ ఇన్ థాట్స్, బ్రేకింగ్ కోడ్స్, మిస్టరీ లూట్, క్రియేటివ్ క్లాష్ వంటి 15 సాంకేతిక అంశాలలో పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఐఈటీఈ చైర్మన్ సూర్యప్రసాద్ మాట్లడుతూ రోజురోజుకీ పెరుగుతున్న ఆధునిక సాంకేతికతను 6జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాంకేతికత సరైన మార్గంలో మానవాళి అవసరాలకు అనుగుణంగా వినియెగించాలవి విద్యార్థులకు సూచించారు. పిన్సిపాలైవై.మల్లికార్జునరెడ్డి మాట్లడుతూ విద్యార్థులు అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలనీ, ఇటువంటి సాంకేతిక సదస్సుల వలన విద్యార్థులు సాంకేతిక మార్పులను సులభంగా తెలుసుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమములో ఈ.సీ.ఈ విభాగాధిపతి డా.ఎమ్. భానుమూర్తి, ఐఈటీఈ విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## సేవకు ప్రతిరూపం "హార్వెస్ట్ ఇండియా "




**తెనాలి మేజర్ న్యూస్ :** సేవకు ప్రతిరూపం డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ అని తెలుగుదేశం నాయకుడు మాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు సుద్ధపల్లి నాగరాజు పేర్కొన్నారు. హార్వెస్ట్ ఇండియా అధినేత తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ జన్మదినోత్సవ సందర్భంగా, శుక్రవారం ఎస్ఎన్ఆర్ టీం ఆధ్వర్యంలో పట్టణంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. అదేవిధంగా అంగలకుదురు లోని స్వధార్ హోమ్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించి, కేకులు కట్ చేశారు.అనంతరం తెనాలి రైల్వే స్టేషన్ సమీపంలోని శ్రీ శివలింగేశ్వర స్వామి వారి భక్త సేవా బృందం ఆధ్వర్యంలో,అన్నదానం కేక్ కటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తనకున్న దాంట్లో పేదలకు అనాధలకు వితంతువులకు వృద్ధులకు సురేష్ కుమార్ సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.సురేష్ కుమార్ తనయుడు డాక్టర్ డేవిడ్ యశ్వంత్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న నాగరాజు ఎస్ఎన్ఆర్ టీం, ను కెఎస్ కే టీమును అభినందించారు. పేదలకుఉపయోగపడినప్పుడే జీవితం ఆనందంగా ఉంటుందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఉన్నం ధర్మారావు మాట్లాడుతూ సేవకు మారుపేరు కత్తెర సురేష్ కుమార్ అని తెలిపారు. ఆయన ఎందరినో ఆదుకున్నారని చెప్పారు. ఆయన చేసిన సహకారం వలన ఎంతోమంది లబ్ధి పొందారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొమ్ము రాయల్, అత్తోట శ్యామ్, నలుకుర్తి రమేష్, పిడపర్తి రవి, రావురి సతీష్, మేకల సురేష్, సంపత్, మైల భాను, జ్యోతుల బాబి, రావూరి సతీష్, పరంజ్యోతి, చిలువూరి రవి, రజిని,వీరాంజనేయులు, దిలీప్, బాలశౌరి,వర నాగేంద్ర, కే ఎస్ కే టీం సభ్యులు పాల్గొన్నారు

## వరద బాధితులకు అండగా సాయం



**మంగళగిరి మేజర్ న్యూస్:** విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను శుక్రవారం కలిసి పలువురు విరాళాలు అందజేశారు. విజయనగరానికి చెందిన లెండి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ వైస్ ఛైర్మన్ పి.శ్రీనివాసరావు రూ.5 లక్షలు అందచేశారు. గుంటూరుకు చెందిన తరుణి అసోసియేట్స్ ప్రతినిధులు రూ.5 లక్షలు, మంగళగిరికి చెందిన శిందే లక్ష్మయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు రూ.2 లక్షలు అందచేశారు. గుంటూరుకు చెందిన అవినాష్ ఏజెన్సీస్ యాజమాన్యం రూ.2 లక్షలు, గన్నవరంకు చెందిన ఎంకే గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్ స్టిట్యూషన్స్ నిర్వాహకులు రూ.లక్ష అందచేశారు. ఆదోనికి చెందిన జి.కృష్ణమ్మ రూ.లక్ష , ఎంకే గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్ స్టిట్యూషన్స్ ప్రతినిధులు రూ.లక్ష అందజేత గుంటూరుకు చెందిన వడ్లమూడి సోమయ్య రూ.60,635, మంగళగిరి పెదవడ్లపూడికి చెందిన లూథరన్ చర్చ్ నిర్వాహకులు రూ.30వేలు, కుప్పంకు చెందిన పి.శివ కార్తీక్. పి.మురుగన్ రూ.20వేలు నారా లోకేష్ కు అంద చేశారు. వరద బాధితులను ఆదుకునేందుకు సాయం అందించిన వారికి మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## సమస్య లను ఎంపీ పెమ్మసానికి దృష్టికి తీసుకెళ్లిన జనసేన నాయకులు



**మంగళగిరి మేజర్ న్యూస్:** మంగళగిరి ఎయిమ్స్ హాస్పిటల్ రోడ్డులో సాయంత్రం 6 గంటల నుండి ఉదయం 7 గంటల వరకు ఇతర వాహనాలకు నిషేధం విధించటంపై మంగళగిరి జనసేన నాయకులు రాష్ట్ర విద్యా %డ% ఐ టి శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి ఇటీవల తీసుకువెళ్ళారు. లోకేష్ సూచనలు మేరకు సమస్యను కేంద్ర మంత్రి, గుంటూరు పార్లమెంట్ సభ్యులు పెమ్మసాని చంద్రశేఖర్ దృష్టికి శుక్రవారం తీసుకువెళ్ళారు. గుంటూరు ఎంపీ కార్యాలయంలో కలిశారు. ఎంపీ స్పందించి వెంటనే ఎయిమ్స్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 2018 లో శంకుస్థాపన అయ్యి నిర్మాణానికి నోచుకోని రేవేంద్ర పాడు వంతెన సమస్య ను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో జనసేన పార్టీ ఎం టి ఎం సి ప్రధాన కార్యదర్శి బాణాల నాగేశ్వరరావు, దుగ్గిరాల మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస రావు, చిన్న కాకాని గ్రామ అధ్యక్షులు లింగినేని శ్రీనివాస రావు, జనసేన నాయకులు తిరుమలశెట్టి సురేంద్ర, కాపరౌతు సుందరయ్య పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాజ్యాంగ పాలన కాదు రెడ్ బుక్ పాలన నడుస్తుంది

### మంగళగిరి నియోజకవర్గ వైయస్సార్ సిపి సమన్వయకర్త దొంతి రెడ్డివేమారెడ్డి

**మంగళగిరి మేజర్ న్యూస్:** రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని మంగళగిరి నియోజకవర్గ వైయస్సార్ సిపి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి అన్నారు. శుక్రవారం మంగళగిరి బైపాస్ రోడ్ లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా సమన్వయకర్త బాద్యతలు ఇచ్చినందుకు పార్టీ అధినాయకులు జగన్ మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో వేమారెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో రాజ్యాంగం ప్రకారం పరిపాలన సాగట్లేదు కక్ష పూరిత పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు .చంద్రబాబు తన సీనియార్టీ అంతా డైవర్షన్ పాలిటిక్స్ తోనే నడుపుతున్నారని నదిలో బోట్లు విషయం ,తిరుమల వ్యవహారం అంతా డైవర్షనేనని విమర్శించారు .ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామిలను వాగ్ధానాలు నేరవేర్చకుండా కప్పిపుచ్చుకుంటూ పాలన సాగిస్తున్నందుకు చంద్రబాబుకు శాల్యూట్ చేయాల్సిందేనన్నారు. రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి హెూదాలో పవన్ కళ్యాణ్ దీక్షలంటూ, సనాతన ధర్మం అంటూ మత కలహాలు రెచ్చగొట్టేవిధంగా మాట్లాడటం బాధాకరమన్నారు. నియోజకవర్గ సమన్వయకర్తగా త్వరలోనే పార్టీ కమిటీలు నియమిస్తామని, పార్టీని బలోపేతంకు కృషి చేస్తాను అన్నారు.ఈ సమావేశంలో తాడేపల్లి పట్టణ వైయస్సార్ సిపి అధ్యక్షులు బుర్రముక్కుల వేణుగోపాల రెడ్డి పాల్గోన్నారు.

## సామాజిక విప్లవ జ్యోతి జాషువా




**గుంటూరు మేజర్ న్యూస్:** భారతదేశంలో కుల,మతాల అసమానతలపైన తనకవిత్వం ద్వారా పోరాటం చేసిన పోరాటయోధుడు పద్మభూషణం గుర్రం జాషువాఅని దళిత్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఆచార్య కృపాచారి అన్నారు. కార్డ్స్ సంస్థ చేసిన ఏర్పాటు చేసిన మహా కవి జాషువా 129 జయంతి ఉత్సవం సంతోష్ నగర్ ఆర్నాల్డ్ పౌల్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసినసభకు ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడారు. ఈ జయంతి సభకు దళిత రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎం. స్వర్ణలతాదేవి అధ్యక్షత వహించి మాట్లాడుతూ భారతదేశంలో దళిత ఉద్యమాలకు జాషువా రచనలు దిక్సూచిగా నిలిచాయని ఈదేశంలో తమ వాటా ఎంతో రాజ్యాంగబద్ధంగా పోరాటం చేయాలని జాషువా రచనలు చెబుతున్నా యని సమాజం ఉన్నంతవరకు జాషువా తన కవిత్వం ద్వారా జీవించి ఉంటారని ఆమె అన్నారు. నాగార్జునవిశ్వవిద్యాలయం తెలుగు అధ్యాపకులు డాక్టర్ పిల్లి వాసు మాట్లాడుతూ భారత దేశంలో అసమానతలు ఉన్నంతకాలం నేటి సమాజానికి జాషువా కవిత్వం అవసరమని నేటి యువత జాషువా రచనలను అధ్యయనం చేసి కృషి చేయాలని ఆయన కోరారు. ఖమ్మం జిల్లా డా.గంజికుంట్ల రామారావు మాట్లాడుతూ జాషువా అంటరాని తల్లి కన్న ఆణిముత్యమని, ఆయన కవిత్వం వెలివాడల గుండె చప్పుడని అన్నారు. రేడియో రంజన్ డైరెక్టర్ ఎం.సత్యవాణి మాట్లాడు తూఛీత్కారాలు పొందినచోటనే సత్కారాలు పొందిన కవిదిగ్గజం అని ఆమె అన్నారు. కార్డ్స్ సంస్థ చైర్మన్ డాక్టర్. పి. ఫ్రాంక్ విశ్వనాథ్ మాట్లాడుతూ దళిత కవులను, ఉత్తమ సామాజిక సేవకులను గుర్తించి వారి సేవలు పెంపొందింప చేసేందుకు సమాజానికి ఉపయోగపడే విధంగా చేయటమే కార్స్ సంస్థ ఆశయమని నాలుగున్నర దశాబ్దాలుగా కార్డ్స్ సంస్థ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమం లో ప్రజా గాయకులు రమణ, శ్రీమతిలేనినా ఆలపించిన జాషువా గీతాలుసభను ఆకట్టుకున్నాయి. కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ టి.అమర్నాథ్, దళిత రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారి కార్యక్రమాన్ని పరిరక్షించారు. సభానంతరం సాహితీ రంగంలో సేవలు చేసిన డా. జి. రామారావు, డా.పిల్లి వాసు కె. జె. రమేష్ కె.ఆనిరాజు, కవి దాసు, లకు కవులకు జాషువా సాహితి పురస్కారాలను ముఖ్య అతిధి ఆచార్య కృపాచారి అందజేశారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

### మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ఆపదలో ఉన్న పేదవారికి సీఎం సహాయనిధి అండగా నిలుస్తోందని ఏపీ పద్మశాలి వెల్ఫేర్ & డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య అన్నారు. శుక్రవారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను స్థానిక టీడీపీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. పెదవడ్లపూడి గ్రామానికి చెందిన జాస్తీ వెంకటేశ్వరావుకు రూ. 1,50,000 వేలు, నిడమర్రు గ్రామానికి చెందిన తాడిశెట్టి సదాశివరావుకు రూ. 30,000 వేలు అందజేశారు. చెక్కులు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నందం అబద్దయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల పక్షపాతి అని, సీఎం చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఇట్టి సదా అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, పట్టణ పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు, మండల పార్టీ అధ్యక్షులు తోట పార్ధసారథి, అమరా సుబ్బారావు, గోవాడ దుర్గారావు, షేక్ రియాజ్, కిరణ్ చంద్, అబ్దుల్ మజీద్, ఆకుల ఉమామహేశ్వరరావు, మాదాల రమేష్ బాబు, కందుల నాగార్జున, వాకా మాధవరావు, యేళ్ళ శివరామయ్య, వాకా మంగారావు, జగ్గారపు రాము పాల్గొన్నారు.

## అనధికార ప్లెక్సీలు, బ్యానర్‌లు తొలగిస్తాం



**తెనాలి టౌన్ న్యూస్ :** ప్రభుత్వ ఉత్తర్వుల ఆదేశానుసారం, తెనాలి పట్టణ పరిధిలో, అనధికారికంగా ప్లెక్సీ లు, బ్యానర్లు ఏర్పాటు చేయటం నిషేధిమ్ చినట్లు మునిసిపల్ కమీషనర్ బండి శేషన్న ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఏవరైనా వాటిని ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కాబట్టి ఎవరుకూడా రోడ్లు యందు, డివైడర్ల మధ్యలో, ప్రభుత్వ భవనముల యందు ప్లెక్సీలు, బ్యానర్ లు ఏర్పాటు చేయవద్దన్నారు.

# సీఎం చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి



- రాష్ట్రాన్ని రూ.10 లక్షల కోట్లు అప్పులు పాలు చేసిన జగన్
- యువతను గంజాయికి బానిసలుగా చేసి వారి భవిష్యత్తును నాశనం చేశారు
- లేనిపోని యాక్ట్‌లను తీసుకొచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు
- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ

**తాడేపల్లి, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. తాడేపల్లి మండలం వడ్డేశ్వరం లో ఎంటీఎంసీ డిప్యూటి కమిషనర్ డి శ్రీకాంత్ అధ్యక్షతన శుక్రవారం 'ఇది మంచి ప్రభుత్వం' ప్రజావేదిక నిర్వహించి పోస్టర్లను ఆవిష్కరించారు. 100 రోజుల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ ఇది చాలా మంచి ప్రభుత్వం ఎందుకంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంక్షోభంలో ఉన్నప్పటికి సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లలా భావించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్ధులకు ఒకేసారి వెయ్యి పెంచి రూ.4వేలు పింఛన్, దివ్యాంగులకు రూ.6వేలు చొప్పున పింఛన్ క్రమం తప్పకుండా అందిస్తున్నట్టు చెప్పారు. జగన్ సంపద సృష్టించకుండా రూ. 10 లక్షల అప్పు చేశారని మండిపడ్డారు. యువతకు ఉద్యోగాలు కానీ, పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణాలు చేపట్టకుండా కాలయాపన చేశారని విమర్శించారు. యువతను గంజాయికి బానిసలుగా చేసి వారి భవిష్యత్తును నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను అస్తవ్యస్తం చేసిందని ఆరోపించారు. రాష్ట్రాన్ని మరలా ప్రగతిపథంలోకి తీసుకురావడానికి ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషిచేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ, ఎన్టీఆర్ భరోసా పింఛన పెంపు, అన్న క్యాంటీన, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, ఉద్యోగులకు ఒకటో తేదినే జీతాల అందించేలా చేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ అందజేసినట్లు చెప్పారు. జగన్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేశారని అన్నారు. మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి ఏ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదని విమర్శించారు. తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, తాడేపల్లి మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శీర్ల లాల్ చంద్, గుంటూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి పఠాన్ ఖాసీం ఖాన్, తాడేపల్లి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు బొర్రా కృష్ణ వందన, వడ్డేశ్వరం గ్రామ పార్టీఎ అధ్యక్షులు ఈపూరి బాబు, శంకర శెట్టి పిచ్చయ్య, కంచర్ల రంగారావు, పఠాన్ జానీ ఖాన్, మన్నెం సుబ్రహ్మణ్యం, షేక్ నాగూర్ వలి, వేంపల సాయి కిరణ్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దళితుల హక్కులను హరిస్తున్న ప్రభుత్వ విధానాలు

**తెనాలి, మేజర్ న్యూస్ :** వివిధప్రభుత్వకార్యాలయాలలో పనిచేస్తున్న మాల ఉద్యోగులనే టార్గెట్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వ విధానాలను ఖండిస్తున్నట్లు దళిత హక్కుల సేవా సమితి అధ్యక్షులు బండికళ్ల బుల్లియ్య అన్నారు. శుక్రవారం స్థానిక ఐతానగర్ శ్రీ పొట్టి శ్రీరాములు కమ్యూనిటి హాల్లో తెనాలి డివిజన్ జెఎసి ఎస్సి, ఎస్టి వర్గీకరణ వ్యతిరేఖ పోరాట సమితి నేతలతో సమావేశాన్ని నిర్వహించారు. సెప్టెంబర్ 29న పొట్టి శ్రీరాములు కమ్యూనిటీ హాల్లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం బుల్లియ్య మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో మాల ఉద్యోగులను టార్గెట్ చేసి వారిని ఇబ్బందులకు గురిచేయడం హేయమైన చర్య అన్నారు. హైకోర్టులో మెడికల్ కౌన్సిల్ ఎస్సీ వర్గీకరణ అమలు ఈ ఏడాది చేయాలని ఎమ్మార్పీఎస్ వేసిన పిటిషన్ ను తెనాలి బార్అసోసియేషన్ అధ్యక్షులు న్యాయవాధి బేతాళ ప్రభాకర్ వ్యతిరేకించారు. తెనాలిలో జరిగిన మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో మందకృష్ణ మాదిగ మాలలను శత్రువులుగా చిత్రీకరించడం దుర్మార్గమన్నారు. ఎస్సిలు క్రైస్తవులుగా మారితే తమ 15 శాతం రిజర్వేషన్ కోల్పోయి బీసీ సీ లుగా చేసి ఒక శాతం రిజర్వేషన్లకు దూరం చేసి రాజ్యాంగ సవరణపై రాష్ట్రపతి క్లాజ్ పై చర్చలు జరుపుతామన్నారు. సుప్రీంకోర్టు వర్గీకరణ తీర్పు తర్వాత మాలలకు న్యాయం జరిగే విధంగా మాల ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు నివేదిక సమర్పించడానికి చర్చ అలాగే వారి ద్వారా మాలలకు న్యాయం జరిగే విధానం పై పలు విషయాలను చర్చించనున్నామన్నారు. వివిధ ప్రధాన పార్టీల్లో ఉన్న మాల నాయకులు నామినేట్ పదవుల్లో సపోర్ట్ చేసి, సుప్రీంకోర్టు, హైకోర్టులలో ఉన్న మాల కేసులపై తెనాలి



డివిజన్ జెఎసి ఎస్సి, ఎస్టి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నుండి ముగ్గురు న్యాయవాదులు ఉండేలా నిర్ణయం పై సలహాలపై 29న జరిగే రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చించనున్నామని అంబేడ్కరిస్టు యాండ్రపాటి అశోక్ కుమార్ తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సరైన మాల అభ్యర్థులను ఎన్నుకొని పోటీలో నిలిపి అంశంపై చర్చిస్తామన్నారు. న్యాయవాదులు ఉద్యోగస్తులు, విద్యావేత్తలు, పట్టభద్రులు, మేధావులు, సామాజికవేత్తలు, ఉద్యమకారులు, అంబేద్కర్ వాదులు,ప్రజాస్వామ్యవాదులు, రాజ్యాంగ పరిరక్షణ వాదులు, మానవతావాదులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని సలహాలు సూచనలు ఇవ్వవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమం లో కార్యక్రమంలో కారుమంచి రవికుమార్, పిల్లి వాసు, కనపర్తి అబ్రహం లింకన్, కంచర్ల కోటేశ్వరరావు, హైకోర్టు అడ్వకేట్ కనపర్తి సాల్మన్ రాజు, సుందర్ సునీల్, తమనం భూషణం, కారుమంచి సునీల్ సందీప్, బొనిగల ప్రదీప్, కంచర్ల నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

## మతంకంటే మానవత్వమే గొప్పది

(మొదటిపేజీ తరువాయి)

పిల్లలు కులం పేరుతో హేళన చేసేవారు. బడిలో చివరి బెంచీలో కూర్చుని చదవుకున్నారు. కటిక దరిద్రాన్ని అనుభవించారు. సాహిత్యోపాసన కోసం హిందూమత గ్రంథాలను చదువుతుం డగా క్రైస్తవ సమాజం ఆయనను వెలివేసింది. మసీదులో సేదదీరి తన అక్షర ఖడ్గాలకు పదునుపట్టాడు. బాల్యం నుండే అవమానాలను ఎదుర్కొనడంతో నాకు ఇద్దరు గురువులు ఒకరు పేదరికం, మరొకరు కులమతాలు అంటాడు జాషువా.

**అవమానాలకు సాహిత్యంతోనే సమాధానం..** వివక్షతను, అంటరాని తనాన్ని అనుభవించే "కులమతాలు గీచుకొన్న గీతల జొచ్చి/ పంజరాన గట్టువడను నేను/ నిఖిలలోకమెట్లు నిర్ణయించిన, నాకు/తిరుగులేదు. విశ్వనరు డనేను" (గబ్బిలం) అని అనగలిగాడు. కుల ప్రస్తావనతో జాషువా నెంతగానో బాధించిన సంఘటనలు ఉన్నాయి. ఆ సందర్భంలో.. నా కవితా వధూట వదనంబు నెగాదిగా జూచి, రూపరే/ ఖా కమనీయ వైఖరులగాంచి, 'భళి భళీ 'యన్నవాడే మీ/ రేకులమన్న ప్రశ్న వెలయించి చివుక్కున లేచిపోవుచో/బాకున క్రుమ్మినట్లగు పార్థివ చంద్ర: వచింప సిగ్గగున్.. శభాష్ అన్నవారే మీరేకులం అని ప్రశ్నించి లేచి వెళ్ళిపోవడం బాకుతో పొడిచి నట్లుంటుందంటాడు. ఇలాంటి వారందరికీ ఆయన చెప్పిన సమాధానం... గవ్వకు సాటిరాని పలుగాకుల మూకలనసూయచేన/ న్నెవ్విధి దూరిసన్ నను వరించిన శారద లేచిపోవునే... అని సవాల్ చేశాడు జాషువా.

**బిరుదులూ, పురస్కారాలు...** జాషువా తన జీవితకాలంలో ఎన్నో బిరు దులు, పురస్కారాలు అందుకున్నాడు. 1964 లో ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి సభ్యునిగా నియమితుడయ్యాడు. 1964లో క్రీస్తు చరిత్రకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, 1970లో ఆంధ్ర విశ్వవిద్యాల యము కళా ప్రపూర్ణ బిరుదుతో సత్కరించింది. 1970లో భారత ప్రభుత్వం పద్మభూషణ పురస్కారం అందజేసింది. తిరుపతి వేంకట కవులలో ఒకరైన చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రి జాషువా కాలికి గండ పెండేరం తొడిగి ఈ కవీశ్వరుని పాదం తాకి నా జన్మధన్యం చేసుకున్నాను అన్నాడు. అది తనకు లభించిన అత్యున్నత పురస్కారంగా జాషువా భావించాడు. కవితా విశారద, కవికోకిల, కవిదిగ్గజ-నవయుగ కవి చక్రవర్తి, మధుర శ్రీనాథ, విశ్వకవి సామ్రాట్ గా ప్రసిద్ధుడయ్యాడు. అంటరాన్ని తల్లి కన్న ఈ ఆణిముత్యం విశ్వ నరుడయ్యాడు.

## బాయ్స్ హాస్టల్ కు ఫ్యాన్స్ బహుకరించిన నాగసరపు..

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ బాయ్స్ హాస్టల్‌కు మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా అన్ని తరగతి గదులకు ఫ్యాన్స్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు హాజరై మాట్లాడుతూ.. అందరూ చదువుకోవాలని, విద్యార్థులు ఒక అంబేద్కర్.. ఒక నెహ్రూ.. ఒక చంద్రబాబు లాగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. చదువుకునేటప్పుడు ఓర్పు చాలా అవసరమని అలా ఓర్పుగా ఉంటేనే చంద్రబాబు నాయుడు ఏపీ కి సీఎం, పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి అయ్యారన్నారు. తదనంతరం ఈ హాస్టల్కు మౌలిక సదుపాయాలు త్వరలోనే రూపుదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంకు మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు



సుబ్బరాయ గుప్తా 23 ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు బహుకరించారు. ఆయనకు ఉపాధ్యాయ బృందం ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ సంఘం చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ సంఘం, జిల్లా ఆర్యవైశ్య సంఘం, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జంగాని కలిసిన బాలు



**గుంటూరు మేజర్ న్యూస్:** శాలివాహన నాయకుడు ఈమని బాలు గురుజాల మాజీ శాసనసభ్యులు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిని గుంటూరులోని ఆయన నివాసంలో గురువారం మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి భూషణం చెన్నయ్య, బాలు అనుచరుడు షణ్ముఖ రావూరి ఉన్నారు.

## స్ట్రాంగ్ రూమ్ తనిఖీ చేసిన ఆర్డీవో



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** ఈవీఎం లను తనిఖీ చేసిన ఆర్డిఓ ఫిరంగిపురం మండలం లోని రేపూడి గ్రామంలో గల వ్యవసాయ మార్కెట్ యార్డు నందు గూడెంలలో భద్రపరిచిన ఓటింగ్ యంత్ర పరికరాలను గుంటూరు ఆర్డీవో శ్రీకర్ ఈరోజు తనిఖీ చేశారు ఆయా పార్టీలకు చెందిన నాయకుల సమక్షంలో ఈవీఎంలను తనిఖీ చేశారు గూడెం భద్రత వివరాలను తాసిల్దార్ రాజా రమేష్ ను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షుడు చిన్న నరసింహారావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొర్రెపాటి చంద్రశేఖర రావు సిపిఎం వెంకటేశ్వరరావు జనసేన పూర్ణ కాంగ్రెస్ తరపున జయ రావు అధికారులు పాల్గొన్నారు.

## నీటిని వదలండి మహాప్రభో..



**మాచర్ల మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన దుర్గి ముటుకూరు రోడ్ లోని మారుతి కాలనీ వాసుల దుస్థితి. నీరు పుష్కలం గా వున్నప్పటికీ వాటర్ లైన్ మేన్ శ్రీనివాసరావు నియంతలా వ్యవహరించి నీటిని వదలక పోవడంతో బిందెలతో దూర ప్రాంతాల నుండి నీరు తీసుకుని రావడం జరుగుతోంది అని మహిళలు ఆరోపిస్తున్నారు. శ్రీనివాసరావుకు పలు మార్లు నీటిని వదలమని విజ్ఞప్తి చేసినా నాఇష్టం అయితే వదులుతా లేకుంటే లేదని దురుసుగా సమాధానం చెబుతున్నాడని వారు ఆరోపిస్తున్నారు. చేసేదేమీలేక శుక్రవారం ఉదయం ముటుకూరు రోడ్ వద్ద మహిళలు నిరసన వ్యక్తం చేశారు. అధికారులు మాత్రం ఎవరూ స్పందించక పోవడం ఆశ్చర్యంగా ఉందని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## గొడ్డలి దాడికి తీసిన కోడి గొడవ..
## పరస్పరం దాడులు ఇరువురికి తీవ్ర గాయాలు..



**మాచర్ల మేజర్ న్యూస్:** పక్క పక్కనే ఉంటున్న ఇరువురు వ్యక్తులకు కోడి దగ్గర వచ్చిన గొడవ గొడ్డలి దాడికి దారి తీసింది. బందువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.దుర్గి మండలం ముటుకూరు ఏరువ లింగేశ్వరరావు, పేరువాళ్ళ ఆనందులు ఎస్సీ కాలనీలో పక్కపక్కనే నివాసం ఉంటున్నారు.శుక్రవారం పేరువాళ ఆనంద్‌కు చెందిన కోళ్లు లింగేశ్వరరావు దొంగిలించి అమ్ముకున్నాడనే నెపంతో ఆనంద్ లింగేశ్వరరావు పై గొడవపడి గొడ్డలితో లింగేశ్వర ఇంటిలోకి కెళ్లి దాడి చేశాడు.దీంతో లింగేశ్వరరావు తలకు,వీపుపై తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న లింగేశ్వరరావు బంధువులు కూడా ఆనందును తీవ్రంగా కొట్టడంతో ఆనంద్ తలకు, ఆనంద్ భార్య మరియమ్మకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## దస్తావేజులు పోయినవి

**జి సుధీర్ కుమార్ తండ్రి వెంకటేశ్వర్లు వయస్సు సుమారు 27 సంవత్సరాలు, వృత్తి: సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, 3-184, పొట్లూరు, శావల్యాపురం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్:- 522646. నరసరావుపేట లోని శ్రీనివాసనగర్‌లో సామాన్లు మారుస్తున్నప్పుడు నా ఆస్తి విక్రయ దస్తావేజు, డాక్ నెం. 775/2023, తేదీ : 11-01-2023, ఎస్ ఆర్ ఓ కు సంబంధించిన దస్తావేజులు పోయినవి. దొరికిన వారు సంప్రదించవలసిన నెంబర్ సుధీర్ కుమార్ 76759 28548 ..**

## మహాకవి గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలు..



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** మహాకవి గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలు నరసరావుపేటలోని భువన చంద్ర టౌన్ హాల్ లో జరిగాయి. జాతీయ స్థాయి రంగస్థల నాటక, పద్య, పోటీలతో పాటు, గుర్రం జాషువా పురస్కార అవార్డులు, ముఖ్య అతిథుల చేతుల మీదుగా రేపు కూడా వైభవంగా జరుగబోతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు చేతులమీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి నాటక పోటీ, పద్య పోటీ కార్యక్రమాలను ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, టిడిపి రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి కనుమూరి రాజ్యలక్ష్మి (గద్దె లక్ష్మి), జీవనజ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు మందా వెంకటరావు, అధ్యక్షులు ఇనగంటి జగదీష్, కార్యదర్శి చిలకా వీరయ్య, మాస్టర్ జడ్జెస్, పాడుతా తీయగా రాజబాబు, దేవరపల్లి ప్రభుదాసు, హార్మోనిస్ట్ కోటి వెంకట రత్న, కూటమి పార్టీ నేతలు, కళాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను కట్టుదిట్టంగా భద్రపరచాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం నరసరావుపేట మార్కెట్ యార్డ్ లో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. త్రైమాసిక తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ గోదాముకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఉందా..? లేదా..? అని తెలుసుకున్నారు. అలాగే గోదాములో పార్లమెంటు నియోజకవర్గ, అసెంబ్లీ నియోజకవర్గ ఈవీఎం లను వేరువేరుగా ఉంచిన షట్టర్ల తాళాలను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరచి లోపల ఉన్న బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోదాములో ఈవీఎం లను చాలా జాగ్రత్తగా భద్రపరచాలని నిరంతరం గట్టి పోలీస్ బందోబస్తు ఉండాలని సూచించారు. తనిఖీలో కలెక్టర్ వెంట ఈవీఎం గోదాముల నోడల్ ఆఫీసర్ విశ్వేశ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



## వాటర్ ప్లాంట్ ప్రారంభం..

**శావల్యాపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని ముంద్రు వారి పాలెం గ్రామంలో ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు జనసేన నాయకులు నిశంకర్ శ్రీనివాసరావు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## కొత్త చట్టాల రద్దుకై న్యాయవాదుల ఉద్యమం

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ కొత్త చట్టాలు రద్దుకై న్యాయ వాదుల పోరాటం తీవ్రం చేస్తున్నామని సీనియర్ న్యాయవాది దేవల శ్రీనివాసరావు అన్నారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కంబాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో తలపెట్టిన రెండో రోజు నిరసన కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరునిఖండించారు. అనంతరం రెండో రోజు విధులు బహిష్కరించారు. ఈ నిరసన కార్యక్రమం లో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాటిబండ్ల రవి, మన్నెం వెంకటేశ్వరావు,నాగూర్ బాబు, న్యాయవాదులు పూజల వెంకట కోటయ్య, కళ్ళం వీర భాస్కర్ రెడ్డి, కాకర్ల నాగ వెంకట హరిబాబు, దాసరి జ్ఞాన రాజ్ పాల్, నరిసేటి వేణుగోపాల్, కొల్లా వెంకటేశ్వరావు, పోతల రవి కుమార్, బూతుకూరి రామిరెడ్డి, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, చావల బాల కోటయ్య, నల్లిబోయిన ఆంజినేయులు, బొక్క సంగీత రావు,ఆకుల నాగార్జున, ఉడుముల విద్యాసాగర్ రెడ్డి, భరత్ తదితరులు పాల్గొన్నారు.



# గుండ్లకమ్మపై బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంపీ, ఎమ్మెల్యే..

**వినుకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని అందుగుల కొత్తపాలెం వద్ద గుళ్ళకమ్మ నదిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, వినకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు శంకుస్థాపన చేశారు. ఎంపి మాట్లాడుతూ పార్లమెంటు పరిధిలో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన (పి.ఎం.జి.ఎస్.వై) పథకం ద్వారా 700 కిలోమీటర్ల రోడ్లు వేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు. వినుకొండ నియోజకవర్గంలో 100 కిలోమీటర్ల పైగా రోడ్లు నిర్మాణానికి అంచనాలు వేయడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా కేంద్రం 60%, రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులతో పనులు చేయడం జరుగుతుందన్నారు. వినుకొండ గుంటూరు నేషనల్ హైవే విస్తరిస్తుందని, పనులు త్వరలో ప్రారంభించేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా అనేక రుణాలు పొందే అవకాశం ఉందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ అందుకుల కొత్తపాలెం, నాగిరెడ్డిపల్లి మధ్య గుండ్లకమ్మ పై హై లెవెల్ బ్రిడ్జిని పీఎంఈజీఎస్ పథకం ద్వారా 15.83 కోట్లతో నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే పువ్వాడ, గోకనకొండ వద్ద గుండ్లకమ్మ నదిపై మరో హై లెవెల్ బ్రిడ్జిని 20 భయంతో త్వరలో నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నామని తెలిపారు. గుండ్లకమ్మ నదిపై బ్రిడ్జిలు నిర్మించడం వలన చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తొలగిపోతాయని వివరించారు. అలాగే గుండ్లకమ్మ నదిపై త్వరలో చెక్ డ్యామ్లు నిర్మాణం చేపట్టి రైతులకు సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో శాశ్వతంగా త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికి తాగునీటి కొళాయి ఏర్పాటు కృషి చేస్తున్నామని తెలిపారు. ఎంఎన్ఆర్ఇజిఎస్ పథకం ద్వారా నియోజకవర్గంలోని గ్రామాల్లో సీసీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి సీఎం చంద్రబాబు నాయుడు 10 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. వినకొండ అభివృద్ధికి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అందిస్తున్న సహకారాలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కిన మల్లికార్జునరావు, జనసేన నాయకులు శ్రీనివాసరావు, జడ్పిటిసి జడ్డారామయ్య సుబ్బులు, టిడిపి నాయకులు వంకాయలుపటీ పేరయ్య, ముంద్రు సుబ్బారావు, గంగినేని ఆంజనేయులు, మాదినేని ఆంజనేయులు, గంగినేని బాబు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, టిడిపి నాయకుడు కర్లకుంట వెంకట నరసయ్య, జిల్లా ప్రసాదు, ముతినేని ఏడుకొండలు, కర్నాట వెంకట రెడ్డి, మొద్దుకోరి రాంబ్రహ్మం, వజ్రాల కృష్ణారెడ్డి, పలువురు వినుకొండ నూజెండ్ల, టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.





# ఆదాయపు పన్నుపై అవగాహన సదస్సు..



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘములు ప్రిన్సిపల్ కమిషనర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్ విజయవాడ, అడిషనల్ కమిషనర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్ ఆదేశాల మేరకు స్థానిక నరసరావుపేటలోని గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ శాఖలో పల్నాడు జిల్లాలోని 59 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఇన్కమ్ టాక్స్ రిటర్న్ ఫైలింగ్ పైన అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లా సహకార శాఖ అధికారి ఎం. వెంకటరమణ అధ్యక్షత వహించారు. సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న రామశాస్త్రి ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ వార్డ్ -1. నరసరావుపేట మాట్లాడుతూ సెక్షన్ 80పి కింద సహకార సంఘాలకు ఆదాయ పన్ను రాయితీ రావాలంటే నిర్ణీత గడువులోగా రిటర్న్ ఫైల్ చేయాలన్నారు. ఆర్థిక లావాదేవీలు పరిధిపై అవగాహన కల్పించారు. ఆదాయ పన్ను దాఖలు చేయుటలో గడువు దాటితే సెక్షన్ 80పి కింద రాయితీ వర్తించదని తెలిపారు. అలాగే ఆదాయపు పన్ను శాఖ కార్యాలయం నుండి వచ్చిన తాఖీదులకు వెంటనే స్పందించి బదులు ఇవ్వాల్సిందిగా వెల్లడించారు.

## వసతిగృహాల్లో మెనూ ప్రకారం ఆహారం అందించి తీరాలి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వసతి గృహాల్లో మెనూ ప్రకారం ఆహారం అందించి తీరాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. నాణ్యమైన ఆహారంతో పాటు నెలరోజుల్లోపు విద్యార్థుల హాస్ట ళ్లలలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించాలని స్పష్టం చేశారు. యడ్లపాడు మండలం వంకాయలపాడులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను శుక్రవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఇటీవల పదో తరగతి విద్యార్థులు గోడ దూకి పారిపోయిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు. పారిపోవడానికి కారణాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు నాణ్యమైన ఆహారం, మంచినీళ్లు సరిగా అందించడం లేదని, అన్నంలో పురుగులు ఉంటున్నాయని, మరుగుదొడ్లు శుభ్రం చేయడం లేదని ఎమ్మెల్యేతో సమస్యలు ఏకరవు పెట్టారు. బల్లలు, ఫర్నీచర్ లేదని, ఆటలు ఆడుకోవడానికి మైదానం కూడా లేదని, బోధన కూడా సక్రమంగా ఉండట్లేదని ప్రత్తిపాటికి వివరించారు. అన్నీ సావధానంగా ఉన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి నెలరోజుల్లో సమస్యలన్ని పరిష్కరించాలని, లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపల్‌ను హెచ్చరించారు. విద్యార్థులకు అందిస్తున్న అన్నం, కూరలను స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వ మెనూ పరంగా ప్రతిరోజూ విద్యార్థులకు అల్పాహారం, భోజనం అందించాలని ఆదేశించారు. ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్‌కు ప్రభుత్వం కేటాయించిన క్వార్టర్స్‌లోనే ఉండి విద్యార్థుల సంరక్షణ చూడాలని సూచించారు. పాత ప్రభుత్వం వాసనలుంటే అధికారులు వెంటనే వదిలించుకోవాలని, భోజనం నుంచి బోధన, సౌకర్యాల వరకు ఎక్కడా లోటు రానివ్వకు ండా హాస్టళ్లను ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు.

## సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు శుక్రవారం నరసరావుపేట ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే డా??చదలవాడ అరవింద బాబు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు 5,90,000 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటు పడుతుం దని అన్నారు. లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని భాదితులకు సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందని ఎమ్మెల్యే వెల్లడించారు.

## ఇన్‌చార్జిగా అవకాశం ఇవ్వండి
### వైయస్సార్సీపీ నేత "చిట్టా"



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ ఇంచార్జిగా అవకాశం ఇవ్వాలని సీనియర్ న్యాయవాది, నాయకుడు చిట్టా విజయ భాస్కర్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ని ఆయన కోరారు. శుక్రవారం పార్టీ అధినేతను ఆయన కలసి విజ్ఞప్తి చెశారు. స్థానికుడినైనా నేను పార్టీ కోసం హర్నిశలు పాటుపడ్డానన్నారు. నియోజకవర్గంలో సర్పంచ్, జడ్పీటీసి, ఎంపీటీసి మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి కృషి చేశానని జగన్‌కు వివరించారు. ఇటీవల ఆయన గుంటూరు జిల్లాకు పార్టీ అధ్యక్షునిగా నియామకం జరగడంతో పలువురు ముఖ్య నేతలు సత్తెనపల్లి ఇన్చార్జిగా అవకాశం కోసం అధినేత జగన్ వద్ద ప్రయత్నాలు ప్రారంభించారు.

# దేవుడి దర్శనానికి ఆటంకాలే.. వైఎస్ జగన్

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో :** ఏపీలో ప్రస్తుతం రాక్షసరాజ్యం నడుస్తున్నదని, కనీసం దేవుడి దర్శనం చేసుకునే పరిస్థితులు కూడా అక్కడ లేవని మండిపడ్డారు వైసిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి జగన్.. తన రాజకీయ జీవితంలో ఇంత దుర్మార్గమైన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదని అన్నారు.. మాజీ ముఖ్యమంత్రి అయిన తాను తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి వెళుతుంటే అడ్డుకునే ప్రయత్నం చేశారని అన్నారు. అమరావతిలోని జగన్ నివాసంలో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, దేవుడి దగ్గరకు వెళుతుంటే అడ్డుకునే కార్యక్రమాన్ని ఎప్పుడూ చూడలేదని చెప్పారు. జగన్ తో పాటు వెళ్లేందుకు అనుమతి లేదంటూ వైసీపీ నేతలకు నోటీసులు ఇచ్చారని దుయ్యబట్టారు. ఇది రాక్షస రాజ్యం కాదా? అని ప్రశ్నించారు. లడ్డూ అంశాన్ని డైవర్ట్ చేసేందుకే ఇలా చేస్తున్నారని అన్నారు. వంద రోజుల ప్రభుత్వ పాలన వైఫల్యాల నుంచి ప్రజలను డైవర్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. తిరుమలలో తన పర్యటనను అడ్డుకునేందుకు తిరుపతికి ఇతర రాష్ట్రాల నుంచి కూడా బీజేపీ శ్రేణులను పిలిపించారని, ఇది బీజేపీ పెద్దలకు తెలుసో? తెలియదో? అని జగన్ చెప్పారు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అడ్డగోలుగా తప్పుడు ప్రచారం చేసి దేవుడి పవిత్రతను దెబ్బతీశారని దుయ్యబట్టారు. రాజకీయ దురుద్దేశంతోనే జంతు కొవ్వు కలిసిందని ప్రచారం చేశారని అన్నారు. తిరుమల లడ్డూ విశిష్టతను దెబ్బతీస్తున్నారని



ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అబద్ధాలను ఆధారాలతో సహా నిరూపిస్తామని చెప్పారు.

**అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆధారాలు చూపిస్తాం..**

"జంతువుల కొవ్వుతో ప్రసాదాలు చేశారని అబద్ధాలు చెబుతున్నారు. అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆధారాలు చూపిస్తాం. టిటిడి లో 6 నెలలకు ఒకసారి టెండర్లు పిలవడం దశాబ్దాలుగా జరుగుతున్నదే. తక్కువ రేటుకు కోట్ చేసిన వారికి టెండర్ ఖరారు చేస్తుంది. దశాబ్దాలుగా జరుగుతున్న కార్యక్రమాన్ని వివాదాస్పదం చేస్తున్నారు. తిరుమలకు వచ్చిన నెయ్యిని మూడు సార్లు పరీక్షిస్తారని జగన్ అన్నారు. "జులై 6, 12 తేదీల్లో నాలుగు ట్యాంకర్లు వచ్చాయి. ఆ నాలుగు ట్యాంకర్లు టెస్టులు ఫెయిల్ అయ్యాయి. టెస్టులు ఫెయిల్ అయిన 4 ట్యాంకర్లను వెనక్కి పంపారు. టెస్ట్‌లు ఫెయిల్ అయితే మైసూర్ ల్యాబ్‌కు పంపుతారు.. కానీ తొలిసారి ఈ శాంపిల్స్‌ను గుజరాత్‌కు పంపారు. ట్యాంకర్లను వెనక్కి పంపి సదరు కంపెనీకి నోటీసులు ఇచ్చారు. 2 నెలల తర్వాత చంద్రబాబు జంతువుల కొవ్వు కలిసిందన్నారు. ఆ మరుసటి రోజే టీడీపీ ఆఫీస్‌లో ఎన్‌డీడీబీ రిపోర్ట్‌ను బయటపెట్టారు. కల్తీ నెయ్యి ప్రసాదాలకు వాడలేదని సెప్టెంబర్ 20న ఈవో చెప్పారు. ఈ నెల 22న ఈవో ఇచ్చిన నివేదికలో కూడా ట్యాంకర్లు వెనక్కి పంపినట్లు ఉంది. అబద్ధాలతో చంద్రబాబు తిరుమల ప్రతిష్టను దెబ్బతీస్తున్నారు" అని జగన్ అన్నారు. తప్పులు చేయలేని విధంగా టీటీడీ వ్యవస్థ ఉంటుందని జగన్ చెప్పారు. ప్రసిద్ధిగాంచిన వ్యక్తులే టీటీడీ బోర్డులో ఉంటారని వారే నిర్ణయాలు తీసుకుంటారని అన్నారు. టీటీడీ టెండర్ల ప్రక్రియలో ప్రభుత్వానికి ప్రమేయం ఉండదని చెప్పారు. టెండర్లలో తక్కువ కోట్ చేసిన వారికే ఆర్డర్లు ఇస్తారని తెలిపారు. టీటీడీ చరిత్రలో తొలిసారి లడ్డూ శాంపిల్ ను గుజరాత్ లోని ల్యాబ్ కు పంపించారని అన్నారు.

**నా మతం మానవత్వం**

గుడికి వెళ్లి స్వామి వారిని దర్శించుకుందామంటే నా మతం ఏంటని అడుగుతున్నారు. డిక్లరేషన్ పేరుతో రాజకీయాలు చేస్తున్నారు. రాసుకోండి.. నా మతం మానవత్వం. ఇంట్లో నేను బైబిల్ చదువుతాను. గుడికి వెళ్తే హిందూ సంప్రదాయాలను అనుసరిస్తాను. ముస్లిం, సిక్కు మతాలనూ గౌరవిస్తాను, అనుసరిస్తాను. గతంలో నా తండ్రి తిరుమల శ్రీవారికి ఐదేళ్లు పట్టువస్త్రాలు సమర్పించారు. నేను ఆయన కొడుకునే కదా.. నేను సీఎం అయ్యాక శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించాను. మతం పేరుతో రాజకీయాలు చేయడం దౌర్భాగ్యం. మాజీ ముఖ్యమంత్రిగా నేను తిరుమలకు వెళ్లకూడదా? తొలిసారి తిరుమలకు వెళ్తున్నాను అనుకుంటే ఏమో అనుకుంటాం. పదిహేనుసార్లకు పైగా తిరుమలకు వెళ్లాను అని జగన్ అన్నారు..

## జిఆర్‌సిఆర్‌కే శ్రీచైతన్య పాఠశాల క్రీడాకారుల ప్రతిభ



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అచ్చంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో పెదకూరపాడు జి ఆర్ సి ఆర్ కె శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు వాలీబాల్, కబడ్డీ, షటిల్ క్రీడలలో ప్రతిభ చాటి నియోజకవర్గ జట్టుకు ఎంపికయ్యారు. వాలీబాల్ అండర్ 17 బాయ్స్, బాలికల జట్టు, వాలీబాల్ అండర్ 14 బాలికలు జట్టు, బాలుర జట్టులో ముగ్గురు అర్హత సాధించి నియోజకవర్గ జట్టులో స్థానం పొందారు. కబడ్డీ క్రీడలో అండర్ 17, బాలికల జట్టు, బాయ్స్ ఇద్దరు క్రీడాకారులు, అండర్ -14లో బాలికల జట్టు, బాలురు ఇద్దరు, షటిల్ అండర్-17, 14 బాలుర విభాగం సింగిల్స్, డబుల్స్, బాలికల షటిల్ అండర్-17, 14లలో ప్రథమ స్థానం పొంది నియోజకవర్గ జట్టుకు ఎంపికయ్యారు. శుక్రవారం పాఠశాలలో క్రీడాకారులను డైరెక్టర్ గుత్తా కవిత రాములు ప్రత్యేకంగా అభినందించారు.

## అసమానతలపై అక్షర యుద్ధం చేసిన జాషువా

### ఆంధ్రప్రదేశ్ మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళి

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** అసమానతలు, వివక్షతలపై అక్షర యుద్ధం చేసి సంఘసంస్కరణ గావించిన గుర్రం జాషువా సాహిత్యం నేటికీ సమకాలీనమేనని ఆంధ్రప్రదేశ్ మాదిగ సంక్షేమ సంఘం నాయకుల పేర్కొన్నారు. గుర్రం జాషువా



129 వ జయంతిని పురస్కరించుకొని ఎస్సీ కాంప్లెక్స్ లో పల్నాడు జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి నాగేశ్వరరావు మరియు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గార్లపాటి దాసు జాషువా చిత్రపటమునకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి దాసు మాట్లాడుతూ గుర్రం జాషువా పల్నాడు జిల్లా వినుకొండ మండలం చాట్రగడ్డపాడు లో జన్మించినాడని తెలియజేసినాడు. చిన్నతనము నుండే తోటి వారితో ఎన్నో అవమానాలు ఎదుర్కొని సమాజంలో అంత సమానమే అని సమాజ దాస్టీకాన్ని కలంతో చీల్చిన అక్షర యోధుడు, పద్మభూషణ్ నవయుగ కవచక్రవర్తి గుర్రం జాషువా అని అన్నారు. ఆనాడు సమాజంలో అంత అసమానమే అని ఆయన కవిత్వాలు ద్వారా రచనల ద్వారా పోరాటం చేసారన్నారు. ఆ పోరాట ఫలితమే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇంచార్జి చిలక భాస్కర్ రావు, మండల అధ్యక్షులు అనపర్తి బుజ్జిబాబు, బెల్లంకొండ మండలం అధ్యక్షులు కొదమల వీరబ్రహ్మం, గొల్లపల్లి రాము, తుపాకుల సలాము, కంటెపూడి నాని తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలోనూ సంక్షేమం.. : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** సంక్షోభంలోనూ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తోందని ఎమ్మెల్యే నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలో స్థానిక 18,19, 20, 21, 22, 23, 24, వార్డుల్లో టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు మేళతాళాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే



రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. విజన ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడుతోనే సంక్షేమం సాధ్యమని అన్నారు. గత పాలకులు రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు భ్రష్టు పట్టించి అప్పుల ఊబిలో నెట్టారని అన్నారు. సూపర్-6లో భాగంగా దీపావళి నుంచి గ్యాస్ సిలిండర్ అందించనున్నట్లు తెలిపారు. అక్టోబరు నుంచి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సచివాలయంలో మొక్కలను నాటారు. అనంతరం ఇంటింటికి వెళ్లి వంద రోజుల పాలనపై ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కనుమూరి రాజ్యలక్ష్మి, పట్టణ కూటమి నేతలు, వార్డు నాయకులు, కార్యకర్తలు, మహిళలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబు నాటకోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ..

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** అభినయ నేషనల్ కల్చరల్ ఫెస్ట్ ఆధ్వర్యంలో వచ్చే నెల అక్టోబర్ 16, 17, 18 మూడు రోజుల పాటు రాష్ట్ర స్థాయి నారా చంద్రబాబు నాటకోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా సంబంధిత బ్రోచర్‌ను



నరసరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అభినయ నాటక సంస్థ చైర్మన్ అభినయ శ్రీనివాస్ ( గద్దె శ్రీనివాస్) రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి కనుమూరి లక్ష్మి( గద్దె లక్ష్మి), గుంటుపల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

## అలవాలలో ఇది మంచి ప్రభుత్వం

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం వందరోజుల పాలన అదుర్స్ అని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు. రొంపిచర్ల మండలం అలవాల గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. నిరుద్యోగులకు డీఎస్సీ, వృద్ధులకు పింఛన్ పెంపు ఇప్పటికే అమలు చేసిందని, దీపావళి నుంచి ఉచిత గ్యాస్ అందిస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో వంద రోజుల్లో విధ్వంసం చేయగా కూటమి ప్రభుత్వ అభివృద్ధి చేసి చూపించిందన్నారు. ఈ కార్యక్రమంలో రొంపిచర్ల మండలం కూటమి నాయకులు, గ్రామ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



## శ్రీ దత్త హాస్పిటల్‌లో ఉచితంగా గుండె పరీక్షలు..

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** ఈనెల 29 న వరల్డ్ హార్ట్ డే (ప్రపంచ గుండె దినోత్సవం) సందర్భంగా పిడుగురాళ్ల పట్టణంలోని శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఈ నెల 28 29 30 తేదీలలో (శని,ఆది,సోమ) మూడు రోజులు పాటు ఉచితంగా గుండె పరీక్ష శిబిరం నిర్వహించనున్నట్లు హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ గార్లపాటి కృష్ణ కాంత్, డైరెక్టర్ డాక్టర్ గార్లపాటి జ్ఞానేశ్వరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరం నందు 2 వేల రూపాయల విలువచేసే బీపీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో పరీక్షలు, కన్సల్టేషన్ ఉచితంగా లభిస్తాయన్నారు. గుండె జబ్బులు విపరీతంగా పెరుగుతున్న ఈ తరుణంలో ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని డాక్టర్స్ పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు సెల్ : 6303682376, 7893149751 లను సంప్రదించాలని సూచించారు.

## స్వభావ స్వచ్ఛత.. సంస్కార స్వచ్ఛత పై ప్రతివారు అవగాహన కలిగి ఉండాలి

**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** స్వభావ స్వచ్ఛత.. సంస్కార స్వచ్ఛతపై ప్రతివారు అవగాహన కలిగి ఉండాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచితేనే మనిషి జీవన పరిమాణాలు పెరుగు తాయని కాకతీయ విద్యా సంస్థల



కరస్పాండెంట్ డైరెక్టర్ దీవి లలితబాబు,ప్రిన్సిపల్ ఏ. అశోక్ అన్నారు.ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సౌజన్యంతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో పెదకూరపాడులోని శ్రీ కాకతీయ కళాశాల విద్యార్థులకు శుక్రవారం వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలుష్య రహిత గ్రామాలే లక్ష్యంగా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఈకార్యక్రమంలో జన చైతన్య సమితి కార్యదర్శి అన్నవరపు స్టాలిన్ బాబు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు షేక్ కరీం,జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్, దాసరి విజయబెన్నీబాబు తదితరులు పాల్గొన్నారు.

## పద్మభూషణ్ గుర్రం జాషువాకు ఘన నివాళులు

**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 129 వ జయంతిని పురస్కరించుకొని పెదకూర పాడు మండల అధ్యక్షుడు కంచర్ల అచ్యుతరావు, రాష్ట్ర కార్యదర్శి గార్లపాటి దాసులు ఆనంద పేటలో ఆయన



చిత్రపటానికి పూలమాలలు వేసి శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుర్రం జాషువా పల్నాడు జిల్లాలోని వినుకొండ మండలం చాట్రగడ్డ పాడులో జన్మించినారు. ఈ కార్యక్రమంలో చర్మకారుల సేవా సంఘం పెద్దకూరపాడు నియోజకవర్గ కన్వీనర్ చిలకా భాస్కరరావు, బెల్లంకొండ మండల అధ్యక్షులు కొదమల బ్రహ్మం,తాళ్లూరి చింతయ్య, బంక కోటేశ్వరరావు, బంక పౌల్ తదితరులు పాల్గొన్నారు.

# 5కె రన్‌కు ప్రతి ఒక్కరూ హాజరు కావాలి : కలెక్టర్

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** వ్యాయామంతో మానసిక ఉల్లాసంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అన్నారు. సెప్టెంబర్ 29న వరల్డ్ హార్ట్ డే సందర్భంగా నరసరావుపేటలో మహాత్మాగాంధీ హాస్పిటల్ అధినేత కారసాని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో 5కె రన్ నిర్వహిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో కలెక్టరేట్ లో 5కె రన్ లో అందించే బహుమతులను కలెక్టర్ అరుణ్ బాబు ఆవిష్కరించారు. డాక్టర్ కారసాని శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ ను కలిసి 5కే రన్ కు ఆహ్వానించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ



5కె రన్‌కు హాజరుకావాలని, రన్నింగ్ చేయడం వల్ల గుండెకు సంబంధించిన జబ్బులను నివారించ వచ్చని అన్నారు. తదనంతరం డాక్టర్ కారసాని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుండి ఈ కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఒత్తిడి, మానసిక సమస్యల నుంచి బయటపడాలంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తులకు ఫిజికల్ ఎక్సర్‌సైజ్ ప్రోత్సహించేందుకు సైకిళ్ళు ఇస్తారని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరమైన ఎలాంటి సందేహాలున్న వైద్యులు సరైన సలహాలు ఇస్తారన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఆరోగ్యం గురించి మంచి క్యాప్షన్ లు వాట్సాప్ చెస్తే ఉత్తమమైన క్యాప్షన్ చెప్పిన వారికి బహుమతి కూడా ఇవ్వడం జరుగుతుందని కారసాని శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# చట్టాలపై మహిళలు కనీస అవగాహన కలిగి ఉండాలి : మల్లెల చిన్నప్ప

**సత్తెనపల్లి రూరల్ , మేజర్ న్యూస్ :** మహిళ లు రక్షణ చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప పిలుపునిచ్చారు. శుక్రవారం ముప్పాళ్ళ మండల స్థాయి మహిళా హక్కుల రక్షణ చట్టాలపై అవగాహన సదస్సు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్ మేడే వెంకటరమణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చిన్నప్ప మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను మొట్టమొదటి నుంచి వారికి విద్యాబుద్ధులు నేర్పించే విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని, వారి అభివృద్ధికి తల్లిదండ్రులు



ప్రధాన భూమిక పోషించాలన్నారు. మహిళా పోలీసులు కోటమ్మ, శ్వేత, ఝాన్సీ లు మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేకమైన చట్టాలు ఉన్నాయని వాటిని తెలుసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సమాజంలో బాల్య వివాహాలు నిరోధించేందుకు చట్టం, అక్రమ రవాణాచట్టం, పని ప్రదేశంలో మహిళలకు ఇబ్బందు లు ఎదుర్కొన్న వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకునే నిదని చట్టాలు ఉన్నాయని తెలిపారు. లైంగిక వేధింపుల చట్టం, గృహహింస, దిశ చట్టం, ఎస్సీ ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాల గురించి మహిళలకు అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ అనంతలక్ష్మి మాట్లాడారు. స్వచ్చతాహీ సేవ కార్యక్రమం విజయవంతం చేయడానికి బాలబాలికలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్, సచివాలయ సిబ్బంది, గ్రామంలో ఉన్న ఎన్జీవోస్ తో కలిసి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపియం బాలస్వామి, సిబ్బంది జయలక్ష్మి వివిధ ప్రాంతాల నుంచి మహిళలు పాల్గొన్నారు.

## “కవి కోకిల గుర్రం జాషువా గృహ సందర్శన యాత్ర”



**వినుకొండ మేజర్ న్యూస్ :** మహాకవి, నవయుగ కవి చక్రవర్తి, కవి కోకిల గుర్రం జాషువా 129వ జయంతి సందర్భంగా వారి స్వగ్రామం వినుకొండ సమీపానగల చాట్రగడ్డ పాడు లోని కవి గృహ సందర్శన యాత్రను నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం, ఉమ్మడి గుంటూరు జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షులు కేజే. రమేష్, తెలియజేశారు. యాత్రలో ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షురాలు ప్రముఖ రచయిత్రి డాక్టర్ సి. భవానీ దేవి, సంఘం ప్రధాన కార్యదర్శి ప్రముఖ రచయిత చలపాక. ప్రకాష్, కార్యదర్శి ఎస్ఎం. సుభాని, కోశాధికారి నానా, ఉపాధ్యక్షులు బొమ్మ. ఉమామహేశ్వర రెడ్డి, సంయుక్త కార్యదర్శి సోమేపల్లి వశిష్ఠ, రాష్ట్ర నలుమూలల నుండి రచయితలు పాల్గొంటారని ప్రముఖ ఆంగ్ల రచయితలు కవులు అయినా, షేక్ స్పేర్, జాన్ కీడ్స్, పి.బి. షెల్లీ, వార్డ్స్ వెర్త్, లార్డ్ బైరన్, వంటి ప్రపంచస్థాయి సాహితీకారులు గృహాలను వారు సంచరించిన ప్రాంతాలను ఆయా ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా స్మారక కేంద్రాలుగా సాంస్కృతిక పర్యటక ప్రదేశాలుగా తీర్చిదిద్దారు. ప్రగతిశీల అభ్యుదయ భావాలతో సమ సమాజ చైతన్యానికి కలం పట్టి 50 కి పైగా కావ్యాలు రచించి జాతీయస్థాయిలో పద్మభూషణ్, కవి కోకిల, నవయుగ కవి చక్రవర్తి, వంటి గౌరవాలు పొందిన మానవీయ కోణం కలిగిన మహాకవి గుర్రం. జాషువా, జన్మస్థలాన్ని గృహాన్ని ప్రభుత్వం గుర్తించి జాషువా జన్మించిన గ్రామంలో వారి రచనలతో పాటుగా ఒక గ్రంథాలయాన్ని నెలకొల్పి భావితరాలకు జాషువా స్మారక మందిరం కవి స్మృతి చిహ్నంగా అందించాలని ఆశయంతో ఈ యాత్ర చేపట్టటం జరుగుతుందని ఈ యాత్రకు సంఘీభావంగా స్థానిక ఉపాధ్యాయులు కవులు కళాకారులు పాల్గొననున్నారని ఈ గృహ సందర్శన యాత్రలో పాల్గొనే రచయితలు సాహిత్య అభిమానులు గృహ సందర్శన ద్వారా సాహిత్య పరంగా విశేష స్ఫూర్తికి పొందుతారని కవి కేజే రమేష్ తెలిపారు.

## సమస్యలను పరిష్కరిస్తా.. కమీషనర్



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** గురజాల నియోజకవర్గం శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాస రావు ఆదేశాలతో పిడుగురాళ్ల పట్టణంలోని నాల్గవ వార్డులో పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆ వార్డులో నెలకొన్న సమస్యలను నేరుగా తెలుసుకుని ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. కమిషనర్ వార్డులో పర్యటించి సమస్యలు తెలుసుకోవడంపై ప్రజలు వర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ వంద రోజుల్లోనే అందుబాటులో అధికారులు ఉండేలా ఆదేశించిన గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు కి వార్డు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ దూదేకుల కాసిం సైదా, 4వ వార్డ్ అధ్యక్షులు ఆదెపు కిరీటి, 262 బూత్ కన్వీనర్ బూర్స్ శ్రీనివాసరావు, పిడుగురాళ్ల పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షులు జాజం రంగారావు, గురజాల నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు నారబోయిన నరసింహారావు, గౌడ్ సాధికార కమిటీ జిల్లా కార్యదర్శి యడవల్లి ఏడుకొండలు, విద్యా కమిటీ చైర్మన్ షేక్ బుడే,సిరిగిరి సూరి, దూదేకుల కాసిం, బూర్స్ వీరయ్య, వాచర్ బుడే,సయ్యద్ ఖాసిం, షేక్ కృషిద్, సంద్రపాటి శేఖర్,కూరెళ్ల శ్రీను, సంపతి చిన్న స్వామి, వార్డ్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ మెహర్, మున్సిపల్ సిబ్బంది, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# కేజీబీవీల్లో ఉద్యోగాల కోసం దళారులను నమ్మొద్దు..

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పాఠశాల విద్యాశాఖ – సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో నిర్వహించబ డుతున్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో 507 బోధన సిబ్బందిని ఒప్పంద ప్రాతిపదికన 97 బోధనేతర సిబ్బందిని పొరుగు సేవల (ఔట్ సోర్సింగ్) ప్రాతిపదికన ఏడాదికి గానూ నియామ కం కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని దళారులు పైరవీలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నా యని వెల్లడించారు. లక్ష నుండి 5 లక్షలు చెల్లిస్తే (అడ్వాన్స్

**కలెక్టర్ల ఆధ్వర్యంలో పారదర్శకంగా ఉద్యోగాల భర్తీ**

గా 20,000/- నుండి 80,000/-) పోస్ట్ గ్యారెంటీ అని చెబుతున్నట్లుగా అధికారుల దృష్టికి వచ్చిందని చెప్పారు. అభ్యర్థుల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించడానికి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని ఈ నియామక ప్రక్రియ పూర్తిగా ఆయా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో మెరిట్ ఆధారంగా చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఏ పోస్టుకు మౌఖిక పరీక్షలు కాని, స్కిల్ పరీక్షలు గాని ఉండవని తెలిపారు. ఎవరైనా దళారులు ఇంటర్వ్యూలో మార్కులు వేయిస్తామని, ఉద్యోగాలు ఇప్పిస్తామని గాని ప్రలోభ పెడితే స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోగానీ, రాష్ట్ర సంచాలకుల కార్యాలయంలో గాని ఫిర్యాదు చేయాలని కోరారు. అభ్యర్థుల ఎంపిక పూర్తిగా విద్యార్హతలలో వారు సాధించిన మెరిట్ పైన మాత్రమే ఆధారపడి ఉంటుందని తెలియజేసారు. ప్రలోభాలకు గురిచేస్తున్న దళారులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్‌గా నమోదు చేసుకోండి..



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్‌గా నమోదు చేసుకోవడానికి ఈ నెల 30వ తేదీ అఖరు తేదీ అని పేర్కొన్నారు. వచ్చే నెల 6వ తేదీ చివరి తేదీ అని ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేషన్ సభ్యులు అందరూ తప్పనిసరిగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థి బొందిలి శ్రీనివాస్ సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## నరసరావుపేట యం.పి.డి.ఓ.గా తోట..



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట యం.పి.డి.ఓ గా తోట వెంకట క్రిష్ణ కుమారి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా యం.పి.డి.ఓ.ను పల్నాడు జిల్లా బి.సి సెల్ అధికార ప్రతినిధి కొక్కెర గంగాధర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. మండల పరిషత్ పరిధిలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై చర్చించారు.

## కోటప్పకొండ కమీషనర్‌ను కలిసిన కడియం..



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండలోని శ్రీ త్రికోటేశ్వర స్వామి దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్ ని శుక్రవారం మాజీ యం.పి.పి రాష్ట్ర రైతు సంఘం నాయకులు కడియం కోటి సుబ్బారావు, చల్లగుండ్ల హరిక్రిష్ణ లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## సూపర్ సిక్స్ పథకాల అమలు ఎప్పుడు : ప్రజాసంఘాలు



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** అధికార పార్టీ కూటమి ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను ఎప్పటి నుంచి అమలు చేస్తారని శ్రీనివాసరావు (పిడిఎం రాష్ట్ర అధ్యక్షులు), ఒర్సు కృష్ణ (ఎం సిపిఐ జిల్లా అధ్యక్షులు) ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా శుక్రవారం పత్రికా ప్రకటనలో వారిరువురు మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం అని 100 రోజుల పాలన ప్రచారం చేసుకుంటున్న టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలుచేసి మంచి ప్రభుత్వం అనిపించు కోవాలన్నారు. కూటమి అధికారంలోకి వచ్చి 3 నెలలు దాటిందని సూపర్ సిక్స్ పథకాలు ఎప్పుడు అమలు అవుతాయని ప్రశ్నించారు. గత ప్రభుత్వం వద్దని మంచి చేస్తారని కూటమి ని నమ్మి అధికారమిస్తే ఒక్క పెన్షన్ మాత్రమే నెల నెల ఇస్తూ మిగిలిన హామీలను గాలికి వదిలేశారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు ప్రధాన కారణమైన సూపర్ “6” పథకాలైన నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి, తల్లికి వందనం పథకం కింద స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000, ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద ఏటా 20,000 ఆర్థిక సాయం,%ఎ%ప్రతి మహిళకు నెలకు రూ.1500, ప్రతి ఇంటికీ ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. బిసి, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే ఫించన్ పథకాలు వెంటనే అమలు చేయాలని ప్రజా సంఘాల నాయకులు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పెదకూరపాడు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన గిరిబాబు



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెదకూరపాడు పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా గిరిబాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.పోలీస్ సిబ్బంది ఆయనను కలిసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండల ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఉండాలని, ఎలాంటి అల్లర్లకు తావు లేకుండా పోలీసు వారికి సహకరించాలని ఆయన కోరారు.

## అచ్చంపేట తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతుల ఆందోళన



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** అచ్చంపేట మండల కేంద్రంలో శుక్రవారం మండల పరిధిలోని ఓర్వకల్లు రుద్ర వరం గ్రామాల రైతులు భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటల విషయంలో తమకు న్యాయం చేయాలని వరద పరిహారం జాబితాలో అధికారులు తమ పేర్లు నమోదు చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో ఉన్నత అధికారులు స్పందించాలని తమకు న్యాయం చేయాలంటూ జాబితాలో తమ పేర్లను తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చేసిన మోసాలకు అన్నిమతాల వారికి జగన్ క్షమాపణలు చెప్పాలి

## జనసేన దీక్షలకు సంఘీభావం తెలిపిన ఎంపీ లావు, ఎమ్మెల్యే జీవీ, మక్కెన



**వినుకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని అన్నిమతాల వారికి చేసిన మోసాలకు ముందు జగన్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు. ఏ దేవుడన్నా భక్తి గానీ, భయం గానీ లేకుండా అందర్నీ మోసం చేసి, అన్ని మతాలను కించ పరిచిన వ్యక్తి జగన్ రెడ్డి అని దుయ్యబట్టారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడకం నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా వినుకొండలో జనసేన నాయకులు 7రోజుల దీక్షలు చేపట్టారు. అందులో భాగంగా శుక్రవారం వినుకొండ గుంట ఆంజనేయస్వామి దేవస్థానంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కుంజేటి నాగశ్రీను రాయల్ ఆధ్వర్యంలో మహాహోమం నిర్వహించారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొని దీక్షలకు సంఘీభావం తెలిపారు. అనంతరం మహాహోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే జీవీ జగన్‌రెడ్డి పాలనలో జరిగిన తప్పులు, అపచారాలు, తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడకం వంటి వాటికి ప్రాయశ్చిత్తంగా జనసేన అధినేత పవన్‌కల్యాణ్ చేపట్టిన 11 రోజుల దీక్ష విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. వినుకొండలో నాగశ్రీను రాయల్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పూజలు, ప్రాయశ్చిత్త హోమాలు చాలా గొప్పగా చేసిందుకు హృదయ పూర్వకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు 50ఏళ్ల నుంచి కర్ణాటక ప్రభుత్వం ఆధీనంలో ఉన్న నందిని నెయ్యితో తిరుమల లడ్డూ తయారుచేస్తున్నారని, దానికి పేటెంట్ కూడా ఉందన్నారు. జరిగిన పొరపాట్లను సరిదిద్దుకోవడం కాకుండా సీఎం, డిప్యూటీ సీఎం పట్ల అవహేళనగా మాట్లాడుతున్న వైసీపీ శ్రేణులకు బుద్ధి చెప్పాల్సిన బాధ్యత ప్రజలతో పాటు వెంకటేశ్వరస్వామి భక్తులపై ఉందన్నారు. ఎంఐఎం అధినేత ఓవైసీతో పాటు సీపీఐ నేత రామకృష్ణ దీన్ని ఖండించారని అన్నారు. అందరూ గౌరవించే వెంకటేశ్వరస్వామిని అవమానకరరీతిలో అగౌరవపరుస్తున్న వాస్తవాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని, తగిన రీతిలో వారికి ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు. అనంతరం మాట్లాడిన ఉమ్మడి గుంటూరు జిల్లా జన సేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, రాష్ట్రవ్యాప్తంగా వెంకటేశ్వరస్వామి భక్తులు ఆ ప్రాయశ్చిత్త దీక్షలో పాల్గొంటున్నారని అన్నారు. వినుకొండలో నాగశ్రీను ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాగంలో పాల్గొన్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెనకు ధన్యవాదాలు తెలిపారు. భారతదేశం అంటేనే సనాతన ధర్మంతో నిండిన దేశమని, విభిన్న కులాలు, మతాలు ఉన్నప్పటికీ కూడా లౌకికవాదమనే రాజ్యాంగంలో పెట్టినటువంటి ఆ పీఠికతో నడుస్తోందన్నారు. ఒక మతంపై మరో మతం దాడి చేసుకున్న సందర్భాలు ఎప్పుడూ లేవన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఎంతో ప్రసిద్ధిగాంచిదని, శ్రీవారి దర్శనం జరిగితే మన జన్మ సార్థకమైనట్లే అని భావించే పుణ్యక్షేత్రం అని, ప్రత్యేకించి అక్కడి లడ్డూకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. అంతటి తిరుమల లో అపచారం జరుగుతుందని, ఒక వెంకటేశ్వరస్వామి ఆలయమే కాదని, రాష్ట్రంలో ఉన్న పెద్ద పెద్ద ఆలయాల్లో అపచారం జరుగుతుందని, దాన్ని మన్నించమని దీక్ష చేపట్టామన్నారు. పవన్‌కల్యాణ్ కేవలం హిందుత్వవాదే కాదని, సర్వమతాలను గౌరవించే వ్యక్తి అన్నారు

## ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా రూపొందించాలనేది చంద్రబాబు లక్ష్యం : మద్దిరాల గంగాధర్



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా రూపొందించాలనేది చంద్రబాబు లక్ష్యం అని టిడిపి బిసి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజుల పాలనలో 100కు పైగా అభివృద్ధి పనులపై దృష్టి పెట్టిన ప్రభుత్వం మన మంచి ప్రభుత్వం అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మొట్టమొదటగా మెగా డీఎస్సీ విడుదల చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన కొరకు చంద్రబాబు ముందడుగు వేశారని అన్నారు.అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి చంద్ర బాబు పాలన సాగుతుందని తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వంతో ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ ప్రజలలో అభద్రతాభావమును తొలగించి సుఖ శాంతులతో ఉండే విధంగా రాష్ట్రంలో మంచి వాతావరణము కల్పించామని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో అన్ని పంచాయితీలలో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించి పంచాయతీ నిధులను కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరు చేపించుకుని గ్రామాలలోని మౌలిక వసతులను మెరుగుపరచుటకులో ముందడుగు వేశామని,2047 నాటికి ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడమే చంద్రబాబు నాయుడు లక్ష్యమని తెలిపారు.

## కూలిరేట్లను పెంచాలంటూ మూడవరోజు నిరసన



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** సివిల్ సప్లయిస్ ముఠా కార్మికులకు కూలీ రేట్ల అగ్రిమెంట్ ఏరియర్స్‌తో కూడిన జీవోను వెంటనే విడుదల చేయాలని, రూటు ఆప్టిమేషన్ రద్దు చేయాలని పెదకూరపాడు నియోజకవర్గ ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడు సివిల్ సప్లై గూడెం కార్యాలయం వద్ద శుక్రవారం మూడవరోజు మోకాళ్ళపై కూర్చొని వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈఎస్ఐ లేకపోవడం వల్ల పిఎఫ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని 58 సంవత్సరాలు నిండిన హమాలీలకు పూర్తయిన వారికి రావాల్సి ఉండగా పింఛను రాకపోవడం బాధాకరమని ముఖ్యంగా పని భద్రత కల్పించాలని,ప్రతి నెల పదో తేదీ లోపు నెల బిల్లులు చెల్లించాలని తదితర డిమాండ్లతో ఏఐటీయూసి సివిల్ సప్లయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దశలవారీ ఆందోళనలకు మూడవరోజు పెదకూరపాడు ఎంఎల్ఎస్ పాయింట్‌లో మోకాళ్లపై కూర్చొని వినూత్న నిరసన తెలియజేయటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్ని యాకోబు, రతన్ రాజు, అనిల్, కొండలరావు, సుధాకర్, పురుషోత్తమ రావు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

**జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**



చిలకలూరిపేట మేజర్ న్యూస్ : ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి పేర్ని నాని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ నాయకులు అభిమానులను, జనసేన కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎన్నికల ముందు వరకూ ఎన్నో సవాళ్లు, రాజకీయ సన్యాసం వంటి ప్రేలాపనలు పేలి, ఎన్నికల తర్వాత తోకముడిచింది చాలక, మళ్లీ పవన్‌కల్యాణ్‌ను ఏకవచనాలతో సంభోదిస్తూ ఇష్టానుసారం విమర్శలు చేస్తే జనసైనికులు ఏమాత్రం సహించే స్థితిలో లేరన్నారు.

**ఏమాత్రం పరివర్తన లేకుండా కుట్రపూరిత రాజకీయాలు**

పవిత్రమైన తిరుమల లడ్డూ ప్రసాదానికి వినియోగించిన నెయ్యి కల్తీ వివాదంపై ఆధారాలతో సహా బయటకు వస్తే.. దానికి జగన్ సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నారని, వైసీపీ నాయకులు పవన్ కళ్యాణ్‌ను టార్గెట్ చేసి విమర్శలకు దిగుతున్నారని బాలాజి ఆరోపించారు. తిరుమలలో జరిగిన అపచారానికి సంబంధించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత దీక్ష చేపట్టి, సనాతన ధర్మాన్ని పరిరక్షించాలని పిలుపు నిస్తే, మాజీ మంత్రి పేర్ని నాని పవన్‌పై అవాకులు, చవాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీవారికి భక్తులు నిలువుదోపిడీ ఇస్తుంటే గత ప్రభుత్వంలో మాత్రం స్వామివారినే నిలువుదోపిడీ చేశారని ఆరోపించారు. తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించడం ద్వారా భక్తుల మనోభావాలను దెబ్బతీసిన మాజీ సీఎం జగన్‌తో పాటు వైసీపీ నాయకులను ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఏమాత్రం పరివర్తన లేకుండా కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్న వైసీపీ నాయకులు ప్రజాతిరుగుబాటుతో కొట్టించుకునే పరిస్థితులు తెచ్చుకోవద్దంటూ హితవు పలికారు. తిరుమల ప్రసాదం కల్తీ విషయంలో బాధ్యులైన ఏ ఒక్కరూ తప్పించుకోలేరని, చట్టప్రకారం కఠిన శిక్ష అనుభవించక తప్పదని స్పష్టం చేశారు.

## పలు గ్రామాలలో స్వచ్ఛత హీ సేవ



**వినుకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని అందుగులపాడు, శివాపురం, విఠం రాజు పల్లి, తిమ్మాయపాలెం,నాగులవరం,పెట్టం బండ,స్వచ్ఛ భారత్ మిషన్ మండల కోఆర్డినేటర్ ప్రభాకర్ రావు పలు గ్రామాలలో పౌష్టిక ఫుడ్ ఫెస్టివల్స్ పరిశీలించారు. కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రాల్లో స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది బాల సంజీవి, బాలామృతం, పాలు, ఎక్స్, బియ్యము, ఆయిలు, మరియు శనగ ముద్దలు రాగి గారెలు, దోశలు, రాగి జావ బాలామృత లడ్డులు సబ్జా పెసల శనగల మొలకలు ఇవన్నీ కూడా పిల్లలకి అంత చేయడం ఈరోజు గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా పిలిచి వారికి ఇవన్నీ పోషక పదార్థాలు ఇచ్చారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరావు, ఉదయ్ కుమార్, శ్రీనుబాబు, అన్ని గ్రామ పంచాయతీల అంగన్వాడీ టీచర్స్ సుజాత హారతి భాయ్ అన్నపూర్ణ శారద ఆయాలు ఆశ వర్కర్స్ ఏఎన్ఎమ్స్ ఆయా గ్రామాల గర్భిణీ మహిళలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన చైర్మన్ రఫాని



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలను దృష్టిలో ఉంచుకొని ప్రవేశపెట్టి నటువంటి అన్న క్యాంటీన్లను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు గడియార స్తంభం నందు ఉన్నటువంటి అన్న క్యాంటీన్ ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్. రఫాని, స్థానిక మాజీ వైస్ చైర్మన్ షేక్. నజీర్నిషా బేగం, పరిశీలించారు.

## "స్వచ్ఛ భారత్" సాకారం అందరి బాధ్యత




**నూజెండ్ల మేజర్ న్యూస్ :** అక్టోబర్ 2వ తేదీ న నిర్వహించే స్వచ్ఛభారత్ దినోత్సవ వేడుకలు పై సమీక్షలు నిర్వహించడం జరిగిందని ఈవోపీఆర్డి రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ గాంధీజీ కలలు గన్న స్వచ్ఛమైన భారతదేశం సాధించాలంటే స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ ను ఏర్పాటు చేసే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్ కు అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి మహాత్మా గాంధీ ఆశయాలకు నివాళులర్పించడం మరియు పరిశుభ్రత, చెట్ల పెంపకం మొదలగు కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమం తహసిల్దార్ రమేష్ కుమార్, హౌసింగ్ ఏఈ యలమంద, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్స్ భాస్కర్ రెడ్డి, సతీష్ ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్టీ యు ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీతులకు సన్మానం



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** మండల ంలోని స్థానిక ఎస్టియు కార్యాలయం నందు గురువారం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఎస్టీయూ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్టియు జిల్లా అధ్యక్షులు ఎల్ వి రామిరెడ్డి , మండల విద్యాశాఖ అధికారి పినాకపాణి పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు బొల్లంపల్లి యేసు రత్నం, చింత క్రింద వెంకట కోటేశ్వరరావు లు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావటం తమకెంతో సంతోషంగా ఉందని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ఏసురత్నం, వెంకట కోటేశ్వరావు లను ఎస్ టి యూనియన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సన్మానించుకోవడంలో ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, ఏసు రత్నం, వెంకట కోటేశ్వరరావు లు తమ అకుంఠిత దీక్షతో, కృషితో ఆయా పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలను తీసుకువచ్చేందుకు కృషి చేశారన్నారు. ఉపాధ్యాయులుగా వారు కేవలం వృత్తికే పరిమితం కాకుండా, సమాజాభివృద్ధికి కూడా పాటుపడ్డారన్నారు. ఈ సందర్భంగా యేసు రత్నం, వెంకట కోటేశ్వరావు లను దుస్సాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు బొంబోతుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మందా రాజశేఖర్,క్రోసూరి రవి కుమార్, చెట్టి పోగు ఏసురత్నం , చెట్టి పోగు రాము, సోము వెంకటరమణ, ఆదేపు రాజేష్ ,ప్రసన్న కుమార్, మదగాని కోటేశ్వరరావు ,బర్మా వెంకటేశ్వర్లు, ఆర్ వెంకటేశ్వర్లు, పిడుగురాళ్ల, కారంపూడి, గురజాల రెంటచింతల మండల ఎస్టి నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.వి.ఆర్ కళాశాల ఎన్.సి.సి. విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ఎన్.సి.సి. శిక్షణ, విద్యార్థుల దేశభక్తి కి, సామా జిక సేవానిరతికి నిదర్శనం అని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన యెన్.సి.సి. బాలుర విభాగం లో సర్టిఫికెట్-బి పరీక్షల్లో నూరు శాతం ఉతీర్ణతలైన 16 మంది ఎన్.సి.సి విద్యార్థులను శుక్రవారం కళాశాల యాజమాన్యం మరియు సిబ్బంది అభినందించారు. కేంద్ర ప్రభుత్వం ఆర్మీ ఉద్యోగాల్లో ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాయని, ఇంజనీరింగ్ విద్యార్థుల సాంకేతిక నైపుణ్యం దేశరక్షణకు ఎంతో అవసరం అని, ఎన్.సి.సి. ద్వారా పొందే ప్రాథమిక శిక్షణ పోలీస్ శాఖలో ఉన్నత స్థాయి ఉద్యోగాల లక్ష్య సాధనకు దోహద పడుతుందని కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ యెన్.సి.సి బాలుర విభాగంలో బి-సర్టిఫికెట్లో, 14 మంది విద్యార్థులు ఏ- గ్రేడ్ ను, ఇద్దరు విద్యార్థులు బి-గ్రేడ్ సర్టిఫికెట్లను పొందారని అన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్ & డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, కళాశాల యెన్.సి.సి. (యూనిట్-1) బాలుర విభాగ ఆఫీసర్ లెఫ్ట్ నెంట్ డా: తారా చంద్, హవాల్దార్ బసవరాజ్ ఎమ్ హెచ్, హవాల్దార్ మణికంఠన్ కె ఆర్ తదితరులున్నారు.

## నేడు జిల్లా సంగీత కళాకారుల సంఘము వార్షికోత్సవ వేడుకలు

**గుంటూరు(సాంస్కృతికం) మేజర్ న్యూస్:** స్థానిక అమరావతి రోడ్ అన్నదాన సమాజం ఆడిటోరియం లో జిల్లా సంగీత కళాకారుల సంఘము 13 వార్షికోత్సవ వేడుక శనివారం జరుగుతాయని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దు వెంకటస్వామి తెలిపారు శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన కార్యక్రమం వివరాలు తెలుపుతూ గాయకుడు ఏం. ఎస్. బాబు బృందంచే సినీ సంగీత విభావరి జరుగుతుందని అన్నారు ఈ సందర్భంగా జరిగే సభలో ప్రముఖ గాయకులు తాత బాలకామేశ్వరరావు, తాళ్ళూరి సుధీర్, సన్మానించనున్నట్లు తెలిపారు. సమావేశంలో సంస్థ ఉపాధ్యక్షులు జేమ్స్ పాండే, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళంలో ఘనంగా సంకల్ప్ - 2024 వేడుకలు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారు చౌడవరం కల్లం ఇంజనీరింగ్ కళాశాలలో సంకల్ప్ 2024 పేరుతో జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సదస్సుకు జాతీయ, రాష్ట్ర లోని వివిధ కళాశాల నుంచి సుమారు 4 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. మొదటిరోజు ప్రారంభ వేడుకలకు హైదరాబాద్ విర్టుసా సాఫ్ట్వేర్ నేషనల్ హెడ్ జి అభిషేక్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు టెక్నికల్ ఈవెంట్స్, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు, బిజినెస్ క్విజ్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కళ్ళం మోహన రెడ్డి, కళాశాల ఉపాధ్యక్షులు పి వెంకటేశ్వర రెడ్డి, కళాశాల డైరెక్టర్ ఎం. ఉమాశంకర్ రెడ్డి, సదస్సు కన్వీనర్ జి కిషోర్ బాబు, కో కన్వీనర్ హనుమంతు ప్రసాద్, ఉపాధి కల్పన విభాగం అధిపతి పిఎల్ మాధవరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధికి చికిత్సపై అవగాహన



**తెనాలి మేజర్ న్యూస్ :** క్షయ వ్యాధిపై మరియు అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్‌పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న తెనాలి టీబీ యూనిట్ సూపర్వైజర్ డాక్టర్ పల్లికొండ రవికుమార్ మాట్లాడుతూ గుంటూరు జిల్లా డాక్టర్ కే.విజయలక్ష్మి జిల్లా టిబి అధికారి డాక్టర్ డి. శ్రీనివాసరావు డిప్యూటీ డి యం హెచ్ ఒ డాక్టర్ అన్నపూర్ణ , తెనాలి టిబి అధికారిణి రాధి సూచన మేరకు బీసీజీ వ్యాక్సిన్ పై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా గత రెండు రోజుల నుండి కమ్యూనిటీ లెవల్లో క్షయ వ్యాధిపై మరియు అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ పై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలియజేసినారు. తెనాలి సూపర్వైజర్ రవికుమార్ మాట్లాడుతూ క్షయ వ్యాధి అంటువ్యాధి అని ఒకరి నుండి మరొకరికి గాలి ఒక సంవత్సరానికి 10 -15 మందికి వ్యాప్తి చెందుతుందని అన్నారు,తెనాలి పట్టణం లో ఈ కార్యక్రమం చేసేందుకు అర్హులైన ప్రతి ఒక్కరూ అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ వేయించుకోవాలని తెలియజేశారు. అడల్ట్ బిసిజి వ్యాక్సిన్ కరోనా వ్యాక్సిన్ కాదని గత 100 సంవత్సరముల నుండి చిన్న పిల్లలకు పుట్టగానే వేసే బీసీజీ టీకా అని తెలియజేసినారు .60 సంవత్సరాల దాటిన వయోవృద్ధులు !షుగర్ తో బాధపడుతున్న వారు,టుబాకో అలవాటు ఉన్నవారు ,గతంలో క్షయ వ్యాధికి మందులు వాడిన వారు ,క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులు అర్హులని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 33 వ వార్డు సచివాలయం ఏఎన్ఎం శివకుమారి , ఆశా కార్యకర్త శ్రీలత స్థానిక చర్చి పాస్టర్ రాజుగారు వార్డు పెద్దలు పాల్గొన్నారు.

# తత్వశాస్త్రాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఘనత సచ్చిదానంద మూర్తి దే

- విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య
- విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా ఆచార్య కొత్త సచ్చిదానంద మూర్తి శత జయంతి ఉత్సవాలు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** భారతీయ తత్వశాస్త్రాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఘనత పద్మవిభూషణ్ సచ్చిదానంద మూర్తి గారిదేనని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎన్టీఆర్ విజ్ఞాన్ లైబ్రరీ, స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ అండ్ హ్యుమానిటీస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఆచార్య కొత్త సచ్చిదానంద మూర్తి శత జయంతి ఉత్సవాలను వారం రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ సచ్చిదానంద మూర్తి గుర్తుగా తమ యూనివర్సిటీ లైబ్రరీలో ఆయన పేరు మీద ఇప్పటికే ఒక బ్లాక్‌ను ఏర్పాటు చేశామన్నారు. సామాన్యులకు తత్వశాస్త్రాన్ని విపులంగా అర్థమయ్యేటట్లు వివరించడంలో ఆయన ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. సచ్చిదానంద మూర్తిగారు ఎన్నో గ్రంథాలను ఆంగ్లంలోను, తెలుగు హిందీలో కూడా రచించి విశ్వవిఖ్యాతి గాంచిన మహా మేధావిగా పేరుగాంచారన్నారు. నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు అందరూ సచ్చిదానంద మూర్తి బోధనలను వారి జీవితంలో అనువదించు కోవాలన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ సచ్చిదానంద మూర్తి గారు తన 14వ ఏటనే రచనలు రచించిన మేధావని కొనియాడారు. నేడు ఆయన శత జయంతి ఉత్సవాలను జరుపుకోవడం సమాజానికి ఎంతో అవసరమన్నారు. నేటి తరానికి ఆయన జీవితం ఒక స్ఫూర్తి అని, నేటి యువత ఆయన సూచించిన రాడికల్ ఫిలాసిఫీను అనుసరించాలని సూచించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# "భారత్ పేటలోఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం"



**గుంటూరు,మేజర్ న్యూస్ :** భారత్ పేట జీరో లైన్ లో 49వ డివిజన్ టిడిపి అధ్యక్షులు తెలగతోటి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో, తెలుగుదేశం సీనియర్ నాయకులు మరియు ఎక్స్ క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిరాల మ్యాని పర్యవేక్షణలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గల్లా మాధవి హాజరై డివిజన్లోని డ్రైనేజీలు, పారిశుద్ధ్య పనులు, వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గల్లా మాధవి మాట్లాడుతూ 49వ డివిజన్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉన్నదని, ఈ కార్యక్రమానికి విచ్చేసిన సచివాలయం సిబ్బందికి, ఈ ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని ఈరోజు ఇది మంచి ప్రభుత్వం అని వారం నుండి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని నారా చంద్రబాబు నాయుడు ఈ యొక్క అద్భుతమైన ప్రోగ్రామ్ ప్రజల్లోకి మనం ఇప్పటివరకు ఏం చేశాము చెప్పాలనే అభిప్రాయంతో ఆలోచించి ఈ ప్రోగ్రాంలు చేపట్టడం జరిగిందని 100 రోజులనేది అనాదిగా వస్తున్న ఒక మార్కు అని ఈ మార్క్ నీ మనం ఇప్పటిదాకా ఏం చేసాము అని విశ్లేషించుకుంటే వంద రోజుల్లో మనం ఏమేం చేశాం, చెప్పినవన్నీ చేశామని చేయడానికి ఎలాంటి ప్రణాళికలు వేసుకున్నాం అనేదానికి గడచిన ఐదు సంవత్సరాలలో మీరు పడిన అరాచకానికి ఈ వంద రోజులలో నీకు సమాధానంగా ఏం కల్పించాం, ఎందుకంటే వచ్చి రాగానే మేము ఇచ్చిన హామీల మీద దృష్టి పెట్టు కున్న చంద్రబాబు, కూటమి ప్రభుత్వాన్ని మనందరం అభినందించాలని ఎందుకంటే గడచిన ఐదు సంవత్సరాల్లో ఈ రాష్ట్రంలో ఉన్న అప్పులు కానివ్వండి, అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితులు కానివ్వండి గడచిన ఐదు సంవత్సరాలుగా ఎవరు పట్టించుకున్న పరిస్థితులు లేవు. అలాంటిది కేవలం వంద రోజుల్లోనే మీరు ఎన్నో రకాలైన మార్పులు, ప్రజా ప్రతినిధులు మీకు కనబడే పరిస్థితి అలాగే కార్పొరేషన్ స్థాయి సిబ్బంది కనబడే పరిస్థితిని బట్టి ఇది మంచి ప్రభుత్వం అవునా కాదా అని ప్రజలను అడగగానే ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని, ఈరోజు చేసింది చెప్పుకోకపోతే పక్కవారికి అవకాశం ఇచ్చినట్లు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్, మార్కు, కన్నసాని బాజీ, హనుమంతరావు, వేములపల్లి శివరాం ప్రసాద్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# కామెర్ల బాధితుడికి విజయవంతంగా శస్త్ర చికిత్స



**గుంటూరు (మెడికల్) :** కామెర్ల ముదిరి క్యాన్సర్ బారిన పడిన బాధితుడికి సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు చేసిన శస్త్ర చికిత్స విజయవంత మైందని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. కేసు వివరాలను శుక్రవారం ఆయన వెల్లడించారు. ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం పెద్ద కొత్తపల్లి గ్రామానికి చెందిన లెనిన్ బాబు కామెర్ల వ్యాధితో ఏడాది నుంచి బాధ పడుతున్నాడని, ప్రైవేట్ ఆసుపత్రుల చుట్టూ తిరిగినా ఫలితం కనపడలేదన్నారు. అన్నం తినలేకపోవడం.. ఆకలి లేకపోవడం.. కొద్దిగా తింటే వాంతులు చేసుకో వడం.. మలం లో రక్తం పడటం వంటి లక్షణాల తో బాధ పడ్డాడని వివరించారు. గత ఏడాది సెప్టెంబర్ చివరి వారంలో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చాడని, గ్యాస్ట్రో ఎంట్రాలజీ హెచ్ఓడి డాక్టర్ కవిత వివిధ పరీక్షలు చేసిన తర్వాత అక్టోబర్ నాలుగున స్టంట్ వేశారని చెప్పారు. కొద్దిగా ఉపసమనం కలగడమే కాకుండా కామెర్లు తగ్గుముఖం పట్టిందని, తిరిగి ఈ ఏడాది మార్చి లో మళ్ళీ జ్వరం రావడం తో కంగారు పడి ఆసుపత్రి కి రాగానే తిరిగి గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు ఏప్రియల్ పదో తేదీన రెండో స్టంట్ వేశారని ఆయన చెప్పారు. దాంతో ఆరోగ్యం మెరుగు పడిందని వెల్లడించారు. రెండు. మూడు నెలలపాటు ఆరోగ్యం గా ఉన్నాడని, అనంతరం ఆగష్టు లో జ్వరం రావడం తో ఆసుపత్రి గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యుల వద్ద కు వచ్చా డని, దీనితో ఆ విభాగం డాక్టర్ కవిత, డాక్టర్ నాగూర్ బాషా, డాక్టర్ అనిల్ చర్చించుకుని సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులకు రిఫర్ చేశారని, ఆ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ అందె వెంకటేశ్వర్లు పేషంట్ ను ఆసుపత్రి లో చేర్చుకుని వివిధ పరీక్షలు చేసి కడుపులో గడ్డలు ఉన్నట్లు గుర్తించారన్నారు. అన్న ప్రేగు చెడిపోయిందని దాని స్థానం లో కొత్త ప్రేగు అమర్చడం రిస్క్ తో కూడుకున్నదని రోగి బంధువులకు వైద్యులు చెప్పారన్నారు. శస్త్ర చికిత్స కు బందువు లు అంగీకరించడం తో అన్న ప్రేగును తీసివేసి దాని స్థానంలో కొత్త అన్న ప్రేగును అమర్చి కణుతులను తీసి ల్యాబ్ కు పంపించారని ఆయన తెలిపారు. ఆ కణితులలో క్యాన్సర్ ఉందని గుర్తించారని ఆయన చెప్పారు. ఆపరేషన్ విజయవంతం అయినప్పటికీ క్యాన్సర్ కు సంబంధించి పేషంట్ కు కిమో చేయిస్తే బాగుటుందని వైద్యులు సూచించ్చినట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం రోగి ఆరోగ్యం గా ఉన్నాడని ఆయన తెలిపారు. ఈ శస్త్ర చికిత్సలో డాక్టర్ కోటి వెంకటేశ్వర్లు, డాక్టర్ సత్యదేవ్, డాక్టర్ వంశీ, అనస్థీషియా విభాగం డాక్టర్ పోలయ్య, డాక్టర్ శాంసన్ దేవ్, డాక్టర్ శ్వేత, డాక్టర్ దీప్తి శాలిని పాల్గొన్నారని ఆయన చెప్పారు.

## పొందుగల చెక్ పోస్టును తనిఖీ చేసిన ఎస్పీ



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో :** గురజాల నియోజకవర్గంలోని పొందుగల అంతర్రాష్ట్ర చెక్ పోస్టును పల్నాడు జిల్లా ఎస్పీ కంచె శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక అధికారులకు, పోలీస్ బాస్ తగు సలహాలు ఇచ్చారు. పొందుగల అంతర్రాష్ట్ర చెక్ పోస్టు నుండి మద్యం, నగదు అక్రమ రవాణా జరగకుండా చూసుకోవాలని సూచించారు. అక్రమంగా రవాణా చేస్తున్న మద్యం, నగదు దొరికితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ గంజాయి, నాటు సారా, అక్రమ మద్యం, నగదు, ఇతర నిషేధిత అక్రమ రవాణాలను అరికట్టాల్సిన బాధ్యత పోలీసు యంత్రాంగంపై ఉందని, ఎటువంటి అక్రమ రవాణా జరగకుండా పోలీసు అధికారులు తగు చర్యలు తీసుకొని, బోర్డర్ చెక్ పోస్టు ద్వారా, అంతర్రాష్ట్ర చెక్ పోస్టుల ద్వారా వచ్చిపోయే వాహనాలను తనిఖీ చేయాలని, ప్రతి చెక్ పోస్టు వద్ద పోలీసు సిబ్బంది, అధికారులచే నిత్యం వాహనాలను ఆపి పరిశీలిస్తూ, నిషేధిత వస్తువులు, మద్యం, నగదు అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని చెక్ పోస్టు విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో దాచేపల్లి సిఐ జి.వెంకటరావు, యస్.ఐ శివ నాగరాజు పాల్గొన్నారు.